Yuvatharam Telugu Daily

RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

The Voice of youth

Postal Regd.No. KNL/3-77(D)/2025-2027

తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, అనంతపురం సంపుటి : 03 సంచిక : 191, పేజీలు : 08, వెల రూ. 4 రూ/ శుక్రవారం 06- 02 - 2026



విలేఖరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్

9989924749

7013007309





రేవంత్ రెడ్డికి ఇచ్చిన సర్టిఫికెట్ వెనక్కి తీసుకోవాలని హార్వర్డ్ వర్సిటీకి లేఖ పంపాను: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

# రంగంలోకి ఉద్దండులు

## నగరపాలక, పురపాలక సంస్థల ఎన్నికల ప్రచారం ఉద్ధృతం

- ★ రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో 'పుర' పోరు వేడెక్కనుంది
- ★ హోరెత్తనున్న ప్రచారం
- ★ 8న నిర్మల్ కి భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ . కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా
- ★ పార్టీ ముఖ్యనేతలు కేటీఆర్, హరీశ్‌రావులు పర్యవేక్షించే అవకాశం




హైదరాబాద్: నగరపాలక, పురపాలక సంస్థల ఎన్నికల ప్రచారం ఉద్ధృతం. రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో 'పుర' పోరు వేడెక్కనుంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొన్న పార్టీలు అమీతుమీ తేల్చుకోవడానికి సిద్ధమయ్యాయి. పార్టీ గుర్తుపై జరుగుతున్న ఎన్నికలు కావడంతో అన్ని పార్టీలు ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్నాయి. అగ్రనేతలు రంగంలోకి దిగుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఐదు రోజుల పాటు బహిరంగ సభల్లో

మిగతా.. 2లో

# ఏపీలో జంగిల్ రాజ్ నడుస్తోంది: వైఎస్ జగన్




- చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు
- రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని సృష్టించారంటూ ఆగ్రహం వ్యక్తం
- అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడుపై దాడులు అత్యంత హేయం
- "కుట్రపూరితంగా నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని.. చంద్రబాబు అండ్ కో దుష్ప్రచారం

2లో



# అన్ బ్రాండెడ్ ముడి పొగాకుపై సున్నా శాతం సుంకం

- పొగాకు ముడి ఉత్పత్తులపై పన్ను సున్నా.. కేంద్రం నిర్ణయాన్ని స్వాగతించిన ఏపీ!
- బ్రాండెడ్ ఉత్పత్తులకు 18 శాతం ఎక్సైజ్ డ్యూటీ
- ఫిబ్రవరి 1వ తేదీ నుంచే అమల్లోకి కొత్త రూల్స్
- రైతులకు మేలు జరుగుతుందన్న సీఎం చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని పొగాకు రైతులు, చిరు వ్యాపారుల దశాబ్దాల కల నెరవేరింది. ఎలాంటి బ్రాండ్ లేని ముడి పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని సున్నాకు తగ్గిస్తూ కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన గెజిట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనస్ఫూర్తిగా స్వాగతించారు.

మిగతా.. 2లో

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరపున పవన్ కల్యాణ్ ప్రచారం




హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల హడావుడి జోరందుకుంది. అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వీలైనన్ని ఎక్కువ స్థానాలను గెలుచుకునే లక్ష్యంతో వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఈ తరుణంలో బీజేపీ కీలక ప్రకటన చేసింది. బీజేపీకి జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ

మిగతా.. 2లో

# బడ్జెట్‌లో లోపాలు చెప్పగలరా?

## రాహుల్‌గాంధీకి నిర్మలా సీతారామన్ సవాల్

- ఆయన చేసిన వ్యాఖ్యలకు ఎటువంటి ఆధారం లేదు
- బడ్జెట్‌లో లోపాలు ఉన్నాయని చేస్తున్న ఆరోపణలను నిరూపించే అంశాలను కాంగ్రెస్ నేత తన ముందు నిలబడి చెప్పగలరా?
- ప్రభుత్వం యువత నైపుణ్యం, వ్యవస్థాపకత, కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై బడ్జెట్ లో ప్రధానంగా దృష్టి సారించింది




ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సవాల్ విసిరారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమగ్రంగా లేదని రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సీతారామన్ మాట్లాడుతూ.. ఆయన చేసిన వ్యాఖ్యలకు ఎటువంటి ఆధారం లేదని అన్నారు. బడ్జెట్‌లో లోపాలు ఉన్నాయని చేస్తున్న ఆరోపణలను నిరూపించే అంశాలను

మిగతా.. 2లో

# న్యాయం ఏడుస్తోంది

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సుప్రీంకోర్టులో ఎన్నికల సంఘం (ఈసీఐ)పై తీవ్రంగా విమర్శలు గుప్పించారు.



రాష్ట్రంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వోటర్ లిస్ట్‌పై సవాలు చేస్తూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ సూర్యకాంత్ ముందు వాదనలు జరిగాయి. "న్యాయం తలుపుల వెనక ఏడుస్తోంది" అంటూ మమత గట్టిగా అరిచారు. తాను మాట్లాడేందు ఐదు నిమిషాల సమయం ఇవ్వాలని కోరగా సీజేఐ అంగీకరిం చారు.

మిగతా.. 2లో

# రాజ్యసభ స్థానాలు, నామినేటెడ్ పదవుల భర్తీపై సమాలోచనలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య అమరావతిలో జరిగిన కీలక భేటీ ముగిసింది. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం సుమారు రెండున్నర గంటల పాటు కొనసాగింది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, కూటమి పక్షాల మధ్య సమన్వయం, భవిష్యత్ కార్యాచరణ వంటి అనేక కీలక అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా, వైసీపీ అనుసరిస్తున్న వైఖరి పైనే ఈ సమావేశంలో ఎక్కువగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కుల రాజకీయాలను రెచ్చగొట్టడం ద్వారా వైసీపీ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని, ఆ పార్టీ పన్నుతున్న వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని ఇరువురు నేతలు నిర్ణయించుకున్నారు. వైసీపీ ట్రాప్‌లో పడకుండా కూటమి శ్రేణులను అప్రమత్తం చేసేందుకు ఉమ్మడి వ్యూహంతో ముందుకు సాగాలని తీర్మానించుకున్నారు. క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన కార్యకర్తల మధ్య వైసీపీ చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తోందని,

మిగతా.. 2లో

# ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

- ఇంతకు మించిన ఆధారాలు ఇంకేముంటాయి స్పీకర్ గారు?: కవిత



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పార్టీ ఫిరాయింపుల కేసులో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని ఆమె వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యే,

మిగతా.. 2లో

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

- ★ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు.. విజయాన్ని అడ్డుకోలేరు
- ★ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలి




- ★ "రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి

గూడూరు: రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ మండలం గూడూరులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన – ప్రజా

మిగతా.. 2లో

# ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ

## విజయవాడలో పీపీపీ విధానంలో పూల మార్కెట్..

- ➤ అమెరికా, ఈయూతో వాణిజ్య ఒప్పందాలతో రైతులకు అవకాశాలు
- ➤ లంబసింగిలో కుంకుమపువ్వు సాగుకు అనుమతులు
- ➤ మామిడి ప్రాసెసింగ్ యూనిట్ల సమస్యలు పరిష్కరిస్తాం
- ➤ వ్యవసాయ అనుబంధ రంగాల సమీక్షలో సీఎం చంద్రబాబు
- ➤ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలకు కోడిగుడ్ల సరఫరా కాంట్రాక్టులు కోళ్ల రైతులకే



అమరావతి: ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలకు కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టులను కోళ్ల రైతులకే ఇవ్వాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కోళ్ల రంగాన్ని బలోపేతం చేసే చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ ఏర్పాటు చేయాలని, అందులో సాగు, ప్రాసెసింగ్, మార్కెటింగ్ సహా అన్నిటికి చోటు కల్పించాలని సూచించారు. లంబసింగిలో గిరిజనుల భాగస్వామ్యంతో కుంకుమ పువ్వు సాగుకు ముందుకొచ్చే సంస్థలకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు.

మిగతా.. 2లో



# సిరిసిల్లను కేటీఆర్ నాశనం చేశారు

## కేటీఆర్ కు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన బండి సంజయ్

నా జోలికి వస్తే నీ బతుకును రోడ్డుకీడుస్తా అని హెచ్చరిక

హైదరాబాద్: మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను, నాడు మంత్రిగా ఉన్నప్పుడు కేటీఆర్ పక్కదోవ పట్టించారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. నిధులను పక్కదారి పట్టించి వరదల్లో సిరిసిల్ల మునిగేలా చేశారని విమర్శించారు. సిరిసిల్లను కేటీఆర్ నాశనం చేశారని అన్నారు. వరదలు వస్తే సిరిసిల్లలో పలు కాలనీలు నీట మునుగుతాయని... కలెక్టరేట్ కూడా మునిగి, జిల్లా కలెక్టర్ ట్రాక్టర్ లో రావాల్సిన పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న కేటీఆర్ తనపై వేల కేసులు పెట్టించారని బండి సంజయ్ మండిపడ్డారు.

మిగతా.. 2లో

# తెలంగాణలో సనాతన ధర్మంపై జరిగే దాడులను సహించేది లేదు

- ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ ఆరాటపడుతోందని ఆరోపణ
- హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతుంటే నోరు మెదపడం లేదని ఆగ్రహం
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని విమర్శలు



హైదరాబాద్: రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరిగే దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హెచ్చరించారు. మహబూబ్ నగర్‌లోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన 'విజయ సంకల్ప్' సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ ఆరాటపడుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై

మిగతా.. 2లో

యువతరం
The Voice of youth
శుక్రవారం 06-02-2026

## ‘మిత్ర ద్రోహి‘ కాంగ్రెస్‌లోకి తిరిగి వస్తావ్ అన్న రాహుల్ గాంధీ..
# మీరే దేశద్రోహులంటూ కేంద్రమంత్రి కౌంటర్

ఢిల్లీ: పార్లమెంటు ఆవరణలో లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు మధ్య మాటల యుద్ధం నడిచింది. అడుగో ‘మిత్ర ద్రోహి‘ అంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించగా, ‘మీరు దేశ ద్రోహులు‘ అంటూ కేంద్రమంత్రి కౌంటర్ ఇచ్చారు. పార్లమెంట్ ప్రాంగణంలో కాంగ్రెస్ నిరసన తెలుపుతున్న సమయంలో ఈ అనూహ్య ఘటన చోటు చేసుకుంది. రవ్‌నీత్ సింగ్ బిట్టు మూడుసార్లు ఎంపీగా గెలిచారు. కేంద్ర రైల్వే సహాయ మంత్రిగా పని చేశారు. 2024 లోక్ సభ ఎన్నికలకు ముందు ఆయన బీజేపీలో చేరారు. మకరద్వారం వద్ద కాంగ్రెస్ ఎంపీలు నిరసన తెలుపుతున్నారు. అదే సమయంలో అటుగా కేంద్రమంత్రి వెళుతున్నారు. ఆయనను ఉద్దేశించి రాహుల్ గాంధీ “ఇదిగో ఒక ద్రోహి నడుచుకుంటూ వెళుతున్నారు, చూడండి“ అని అన్నారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ కేంద్రమంత్రితో కరచాలనం చేయడానికి ముందుకు వస్తూ, “హలో సోదరా, నా మిత్ర ద్రోహి. డోంట్ వర్రీ. మీరు తిరిగి కాంగ్రెస్ లోకే వస్తారు“ అని వ్యాఖ్యానించారు. అయితే, రాహుల్ గాంధీతో కరచాలనానికి నిరాకరించిన కేంద్రమంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు, “మీరు దేశానికి ద్రోహం చేశారు.. మీరు దేశ ద్రోహులు“ అని కౌంటర్ ఇచ్చారు. ఏదో యుద్ధంలో గెలిచినట్లు కూర్చుని నిరసన తెలుపుతున్నారంటూ ప్రతిపక్ష ఎంపీలను ఉద్దేశించి కేంద్రమంత్రి అన్నారు. దీంతో ఇరువురి మాటల యుద్ధం నడిచింది.

అందుకే కరచాలనం తిరస్కరించా

తాను రాహుల్ గాంధీతో కరచాలనం నిరాకరించడానికి గల కారణాన్ని కేంద్రమంత్రి వెల్లడించారు. 1984లో స్వర్ణ దేవాలయం కాంప్లెక్స్ నుంచి ఉగ్రవాదులను తరిమికొట్టడానికి నిర్వహించిన సైనిక ఆపరేషన్ బ్లూస్టార్, సిక్కు వ్యతిరేక అల్లర్లను ఆయన ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబంపై విమర్శలు గుప్పించారు. సిక్కులను హతమార్చిన గాంధీ కుటుంబ వారసుడితో సర్దార్ (సిక్కు) ఎప్పుడూ కరచాలనం చేయడని అన్నారు. వారు దేశద్రోహులు, దేశానికి శత్రువులు, దేశం గురించి ఎప్పుడూ చెడుగా మాట్లాడుతారని మండిపడ్డారు.

# అణ్వాయుధాలు.. ‘న్యూ స్టార్ట్’కు ది ఎండ్..!

ఢిల్లీ: అమెరికా-రష్యా అణ్వాయుధ నియంత్రణ ఒప్పందం ఫిబ్రవరి 5తో ముగియనుంది. దీంతో అణ్వాయుధ నిల్వలపై ఉన్న పరిమితులు తొలగిపోనున్నాయి. ఈ ఒప్పందం ముగింపు అనేది అణ్వాయుధ పోటీకి దారితీయొచ్చనే భయాలు మొదలవుతున్నాయి. అయితే, అమెరికా ఈ ఒప్పందాన్ని కొనసాగించేందుకు ముందుకొస్తే.. తాము కూడా మరో ఏడాది పాటు దీనికి కట్టుబడి ఉంటామని రష్యా అధ్యక్షుడు ఇటీవల ప్రకటించారు. కానీ, ట్రంప్ యంత్రాంగం నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు. దీనిపై సరైన సమయంలో అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకుంటారని వైట్‌హౌస్ వర్గాలు ప్రకటించాయి.

నాటి ఒప్పందం.. అణ్వాయుధ నిల్వలకు సంబంధించి 1972లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్, సోవియట్ నేత బ్రెజ్నెవ్‌ల మధ్య తొలిసారి ఒప్పందం జరిగింది. అయితే, 2001లో అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ సమయంలో అమెరికా బయటకు వచ్చింది. మళ్లీ 2010లో అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా, రష్యా అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదెవ్‌ల మధ్య ‘న్యూ స్టార్ట్’ పేరుతో ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం.. ఇరుదేశాలూ 700 కన్నా ఎక్కువ క్షిపణులు, యుద్ధవిమానాలపై 1550 కన్నా ఎక్కువ అణ్వస్త్రాలను వినియోగానికి సిద్ధంగా ఉంచకూడదు. ఒకరి అణు కేంద్రాలను మరొకరు తనిఖీ చేసుకోవచ్చు. అయితే, ఇది 2021లోనే ముగియాల్సి ఉన్నప్పటికీ.. ఐదేళ్లపాటు పొడిగించారు.

విఫలమైతే విస్తరణే..!.. తాజాగా అది ఫిబ్రవరి 5తో ముగియనుంది. 35 ఏళ్లలో తొలిసారి ఇలాంటి పరిస్థితి రావడంతో అణ్వాయుధాల సంఖ్యను పెంచుకునే అవకాశం లభిస్తుందనే ఆందోళన మొదలైంది. ఈ పరిస్థితి రష్యా, అమెరికా మధ్య అణ్వాయుధ పోటీకి దారితీయడంతోపాటు ప్రపంచవ్యాప్తంగా అస్థిరత, ‘అణు’ ఘర్షణల ముప్పును పెంచుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఒప్పందం కొనసాగింపుపై ఇరుపక్షాలు అంగీకరించడంలో విఫలమైతే.. అణ్వాయుధ విస్తరణ భారీగా పెరిగే అవకాశం ఉందని అమెరికాలోని ఆయుధ నియంత్రణ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డారిల్ కింబాల్ పేర్కొన్నారు. అమెరికా అణు నిల్వలపై పరిమితులు లేకుంటే ప్రమాదకరమైన ప్రపంచమే అవుతుందని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ఇటీవల హెచ్చరించారు. తమ జాతీయ ప్రయోజనాలను రక్షించుకునేందుకు అన్ని మార్గాలను (అణ్వాయుధాలను ఉద్దేశిస్తూ) ఉపయోగించడానికి రష్యా సిద్ధంగా ఉందని అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్‌పై దండయాత్ర మొదలుపెట్టినప్పటి నుంచి చెబుతున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఓ ఆర్డర్‌పై 2024లో ఆయన సంతకం కూడా చేశారు. అయితే, న్యూస్టార్ట్ ఒప్పందం పరిమితులపై ఇరు పక్షాలు చర్చించేందుకు అనుగుణంగా దీనిని మరో ఏడాది పొడిగించేందుకు సిద్ధంగా ఉన్నామని పుతిన్ ప్రకటించిప్పటికీ అమెరికా నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు.

## సీఎం రేవంత్ ఆదేశాలతోనే
# స్పీకర్ నిర్ణయాలు తీసుకుంటున్నారు

హైదరాబాద్: తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసుకుంటున్న నిర్ణయాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను వరుసగా కొట్టివేయడం రాజ్యాంగానికి గొడ్డలిపెట్టు అని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకే స్పీకర్ నడుచుకుంటున్నారని, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించడం లేదని విమర్శించారు. సోషల్ మీడియాలో స్పందిస్తూ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌పై అనర్హత పిటిషన్‌ను స్పీకర్ కొట్టివేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సంజయ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఫోటోలు, వీడియోలు కళ్లముందు కనిపిస్తున్నా, ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తిరస్కరించడం అర్థరహితమని అన్నారు. ఈ చర్య ద్వారా స్పీకర్ తన పదవికే అవమానం తెస్తున్నారని, అటు సుప్రీంకోర్టు తీర్పును, ఇటు ప్రజాతీర్పును కాలరాస్తున్నారని మండిపడ్డారు. జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డే ఆ ఫిరాయింపు ఎమ్మెల్యేను విమర్శిస్తున్న తరుణంలో స్పీకర్ ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ఉప ఎన్నికలంటే భయం పట్టుకుందని, అందుకే ఈ నాటకాలాడుతోందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయంతో కాంగ్రెస్ ఇంకా కోలుకోలేదని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజాగ్రహం చూసి రేవంత్ సర్కారు వణికిపోతోందని అన్నారు. ఈ మొత్తం పార్టీ ఫిరాయింపుల వ్యవహారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సూత్రధారి అని కేటీఆర్ ఆరోపించారు. ఆయన ఢిల్లీకి పంపే మూటలకు ఆశపడి రాహుల్ గాంధీ మౌనం వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇకపై రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు రాహుల్ గాంధీకి లేదని స్పష్టం చేశారు. పట్టపగలే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారినా ఒక్కరిపైనా చర్యలు తీసుకోకపోవడం వికృత రాజకీయ క్రీడ అని, ఈ చర్యలకు ప్రజాక్షేత్రంలోనే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని కేటీఆర్ హెచ్చరించారు.

# ఏపీలో జంగిల్ రాజ్ నడుస్తోంది: వైఎస్ జగన్

గుంటూరు: రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాడని.. రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని సృష్టించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడుపై దాడులు అత్యంత హేయం.. వీళ్లందరూ చేసిన తప్పేంటి?” అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. “కుట్రపూరితంగా నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని.. చంద్రబాబు అండ్ కో దుష్ప్రచారం చేస్తున్నారు. తిరుమల ప్రతిష్టతను చంద్రబాబు దెబ్బతీస్తున్నారు. ఉద్దేశపూర్వకంగా చంద్రబాబు దుష్ప్రచారంచేస్తున్నారు. దేవుడంటే చంద్రబాబుకు భక్తి, భయం లేదు. కేంద్రానికి సంబంధించిన ఎన్‌డీడీబీ, ఎన్‌డీఆర్ ల్యాబ్‌లే. నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని రిపోర్టులు ఇచ్చాయి. సీబీఐ ఆధ్వర్యంలో ఈ శాంపిల్స్ అన్నీ టెస్ట్‌లు జరిగాయి” అని వైఎస్ జగన్ వివరించారు. “ఎలాంటి కల్తీ జరగలేదని సీబీఐ రిపోర్టు స్పష్టం చేసింది. చంద్రబాబు, పవన్, లోకేష్ చేసిన తప్పులకు లెంపలేసుకోవాలి. సీబీఐ స్పష్టం చేసినా మళ్లీ గోబెల్స్ ప్రచారానికి దిగారు. కుల, మతాలను రెచ్చగొట్టేలా దుష్ప్రచారం చేస్తున్నారు. మళ్లీ మళ్లీ అబద్ధాలు చెప్తూనే ఫ్లెక్సీలు పెడుతున్నారు. చంద్రబాబును ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారు. గుడికెళ్లి వస్తున్న అంబటిని గూండాలు అడ్డగించారు. పోలీసులు సమక్షంలోనే కర్రలు, రాడ్లతో అంబటిని అడ్డగించారు. అంబటిని బూతులు తిడుతూ కారుపై దాడి చేశారు” అని వైఎస్ జగన్ మండిపడ్డారు.

## రూ.6 వేలు పెరిగిన బంగారం,
# రూ.14 వేలు పెరిగిన వెండి ధర

ఢిల్లీ: బంగారం, వెండి ధరలు వరుసగా రెండో రోజు పెరిగాయి. వెండి కిలో ధర రూ.14 వేలు పెరగగా, బంగారం రూ.1.60 వేలు దాటింది. అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలు, పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో విలువైన లోహాల ధరలు పెరుగుతున్నాయి. లాభాల స్వీకరణ సహా వివిధ కారణాలతో రెండు రోజుల క్రితం వరకు బంగారం, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి. నిన్న బంగారం, వెండి ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో ఉదయం గం.11.30 గంటల సమయంలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,64,400 పలికింది. నిన్నటి రూ.1,58,500తో పోలిస్తే దాదాపు రూ.6 వేలు పెరిగింది. అలాగే నిన్న రూ.2,79,600 వద్ద ముగిసిన వెండి ఈరోజు రూ.14 వేలు పెరిగి రూ.2,93,900కు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం, వెండి ధరలు పెరుగుతున్నాయి. స్పాట్ గోల్డ్ ఔన్సు 5,080 డాలర్లు, వెండి 87.95 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతున్నాయి. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు మళ్లీ పెరగడంతో సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం, వెండి వైపు ఇన్వెస్టర్లు దృష్టి సారించారు.

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరపున పవన్ కల్యాణ్ ప్రచారం

మొదటి పేజి తరువాయి

బీజేపీకి జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మద్దతు ప్రకటించారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు ప్రకటించారు. పవన్ కల్యాణ్ తో తాను, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమావేశమయినట్టు రాంచందర్ రావు ఎక్స్ వేదికగా తెలిపారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలతో పాటు పలు కీలక అంశాలపై తమ మధ్య చర్చ జరిగిందని వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి పవన్ పూర్తి మద్దతు ప్రకటించారని... బీజేపీ తరపున ప్రచారం చేయడానికి అంగీకరించారని పేర్కొన్నారు. పవన్ మద్దతు తెలంగాణ బీజేపీకి తిరుగులేని బలాన్ని, వేగాన్ని ఇస్తుందని అన్నారు.

## అన్ బ్రాండెడ్ ముడి పొగాకుపై
# సున్నా శాతం సుంకం

మొదటి పేజి తరువాయి

ఈ నిర్ణయం వల్ల పొగాకు వాణిజ్యంలో పారదర్శకత పెరగడమే కాకుండా, సామాన్య రైతులకు మెరుగైన ధర లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో బ్రాండ్ లేని ముడి పొగాకు విక్రయాలపై సరైన నిబంధనలు లేకపోవడంతో అధికారులు, రైతుల మధ్య తరచూ వివాదాలు తలెత్తేవి. పన్ను ఎగవేత ఆరోపణలతో రైతులు ఇబ్బందులు పడేవారు. తాజా గెజిట్ (నూ కోడ్ 2401) ద్వారా కేంద్రం క్లారిటీ ఇచ్చింది. రైతులు సంచుల్లో విక్రయించే ముడి పొగాకు, ప్యాకింగ్ లేని రీటైల్ విక్రయాలపై ఎలాంటి పన్ను ఉండదు. కంపెనీ బ్రాండ్ పేరుతో ప్యాక్ చేసిన పొగాకు, చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో అమ్మే ఉత్పత్తులపై మాత్రం 18 శాతం ఎక్సైజ్ సుంకం కొనసాగుతుంది. ముడి పొగాకు పేరుతో బ్రాండెడ్ ఉత్పత్తులను అక్రమంగా విక్రయించి పన్ను ఎగ్గొట్టే వారికి ఈ కొత్త మార్గదర్శకాలు అడ్డుకట్ట వేయనున్నాయి. ఈ నోటిఫికేషన్‌ను దేశవ్యాప్తంగా కఠినంగా అమలు చేయాలని కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డును ఏపీ ప్రభుత్వం కోరింది. ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ నుంచే ఈ మార్పులు అమల్లోకి వచ్చాయి. ముడి పొగాకు సరఫరా వ్యవస్థలో అడ్డంకులు తొలగిపోవడంతో ఎగుమతులు కూడా పెరిగే అవకాశం ఉందని రాష్ట్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. దీనివల్ల ముఖ్యంగా ప్రకాశం, గుంటూరు, గోదావరి జిల్లాల్లోని లక్షలాది మంది పొగాకు రైతులకు నేరుగా ప్రయోజనం చేకూరనుంది. ఈ నిర్ణయం వల్ల మార్కెట్ యార్డుల్లో పొగాకు కొనుగోళ్లు మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉంది. వ్యాపారులు పన్ను భయం లేకుండా నేరుగా రైతుల నుంచి సరుకు కొనుగోలు చేయవచ్చు.

## రాజ్యసభ స్థానాలు, నామినేటెడ్
# పదవుల భర్తీపై సమాలోచనలు

మొదటి పేజి తరువాయి

అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఇరువురు నేతలు ఓ అభిప్రాయానికి వచ్చారు. ఈ భేటీలో రాజకీయ అంశాలతో పాటు పరిపాలనాపరమైన విషయాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. త్వరలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాల భర్తీపై నేతలు ప్రాథమికంగా చర్చించినట్లు సమాచారం. అలాగే, చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని కూడా నిర్ణయించినట్లు తెలుస్తోంది. వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్లతో పాటు డైరెక్టర్ల నియామకంపై కూడా సమాలోచనలు జరిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య క్షేత్రస్థాయిలో సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సమావేశంలో అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తిరుమల లడ్డూ ప్రసాదం వంటి అంశాలపై వైసీపీ సోషల్ మీడియాలో చేస్తున్న విష ప్రచారాన్ని సమష్టిగా తిప్పికొట్టాలని, ఇందుకోసం కూటమిలోని మూడు పార్టీల నేతలు కలిసి ఉమ్మడి మీడియా సమావేశాలు నిర్వహించాలని పవన్ సూచించినట్లు సమాచారం. రాబోయే 15 ఏళ్లు కూటమే అధికారంలో కొనసాగేలా పటిష్టమైన భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలనే దిశగా కూడా వీరి మధ్య చర్చలు సాగినట్లు తెలుస్తోంది. కేబినెట్ భేటీకి ముందు చంద్రబాబు, పవన్ క్లుప్తంగా మాట్లాడుకున్నప్పటికీ, అన్ని అంశాలపై విపులంగా చర్చించేందుకు ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

## సిరిసిల్లను కేటీఆర్
# నాశనం చేశారు

మొదటి పేజి తరువాయి

ఇప్పుడు కోర్టుల నుంచి నోటీసులు పంపిస్తున్నారని దుయ్యబట్టారు. నా జోలికి వస్తే నీ బతుకును రోడ్డుకీడుస్తా అని హెచ్చరించారు. నీ అరాచకాలు, నీ నీచ పనులు బయటపెడతానని అన్నారు. తనకు భయపడి సిరిసిల్లలోనే కేటీఆర్ మకాం వేశారని ఎద్దేవా చేశారు. ఓటుకు రూ. 5 వేల నుంచి రూ. 10 వేల వరకు ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. సిరిసిల్ల మున్సిపాలిటీలో బలవంతంగా ఏడు గ్రామాలను కలిపి... అక్కడి పేదలకు ఉపాధి హామీ పనులు లేకుండా చేశారని మండిపడ్డారు. సిరిసిల్లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల వివరాలను కేటీఆర్ సహా అందరికీ పంపిస్తామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని... మీరు ఓటు వేస్తే, తాను సిరిసిల్లను అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వ్యభిచారం చేస్తోందని సంజయ్ అన్నారు. పార్టీ మారినట్టు అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ... స్పీకర్ కేసు కొట్టేయడం దారుణమని చెప్పారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ స్థానంలో ఉండి... చరిత్రహీనులు కావద్దని సూచించారు.

## ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వడం
# ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యే, గాంధీ భవన్‌కు వెళ్లి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొంటే అది పార్టీ ఫిరాయించినట్టు కాదా? అని ఆమె సూటిగా ప్రశ్నించారు. ఇంతకంటే బలమైన ఆధారాలు ఇంకేం కావాలని కవిత స్పీకర్‌ను నిలదీశారు. ఇటీవలి మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ బీ-ఫారాలను సదరు ఎమ్మెల్యేనే పంపిణీ చేసిన విషయం అందరికీ తెలిసిందేనని, ఆ విషయం స్పీకర్ దృష్టికి రాలేదా? అని ఆమె అన్నారు. ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను కొట్టివేయడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. “రాజ్యాంగబద్ధమైన స్పీకర్ స్థానంలో ఉండి మీరు కాంగ్రెస్ పార్టీ నాయకుడిలా వ్యవహరిస్తున్నారని అనుకోవాలా? అదే నిజమైతే భారత రాజ్యాంగాన్ని, చట్టసభల ఔన్నత్యాన్ని మీరు ఎలా కాపాడగలుగుతారు?“ అంటూ కవిత స్పీకర్ తీరును తప్పుబట్టారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో స్పందించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేసిన ‘ప్రజా పాలన - ప్రజా విజయోత్సవ’ సభలో సీఎం ప్రసంగించారు. “రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి. ప్రస్తుతం రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందుంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు.. విజయాన్ని అడ్డుకోలేరు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బీఫాం మీద పోటీ చేస్తున్న ఆడబిడ్డలకు కూడా ఆర్టీసీలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించాం. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదు. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు భరోసా కింద రూ.6వేల చొప్పున రూ.9వేల కోట్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతు భరోసా నిధులు జమ చేస్తాం. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఏప్రిల్‌లో కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తాం. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత తీసుకుంటాం. నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీని పక్కనపెట్టారు. ఎస్ఎల్‌బీసీ ఆగిపోతే మామ, అల్లుళ్లు దావతు చేసుకున్నారు. నల్గొండ ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగడానికి కారణం బీఆర్ఎస్. రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టాం. కేసీఆర్‌కు పోలీసులు నోటీసు ఇస్తే.. తెలంగాణ జాతికి ఇచ్చినట్టు చెబుతున్నారు” అని సీఎం విమర్శించారు.

## మా అభ్యర్థనను చేతగానితనంగా భావిస్తున్నారా?..
# పోలీసులపై బండి సంజయ్ ఫైర్

వేములవాడ: పద్ధతి మార్చుకోకపోతే వేములవాడలోనే కూర్చుంటా.. మీ డీజీపీ, ఎస్పీని ఇక్కడికి రప్పించాల్సి ఉంటుంది అంటూ.. సిరిసిల్ల పోలీసులను కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. సిరిసిల్ల, వేములవాడలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై విరుచుకుపడ్డారు. “వేములవాడ ఎమ్మెల్యే భాజపా కార్యకర్తలను బెదిరిస్తుంటే పోలీసులు వంతపాడతారా? మా రిక్వెస్ట్‌ను చేతగానితనంగా భావిస్తున్నారా? ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని లేదా” అని హెచ్చరించారు. సిరిసిల్ల సీఐ క్రిష్ణ.. భాజపా నాయకులు, సిబ్బందిపై దాడి చేసి ఓవరాక్షన్ చేశారని బండి సంజయ్ మండిపడ్డారు. తక్షణమే విధుల్లోంచి తప్పించకపోతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు.

### ఆ రెండు పార్టీలను నిలదీయండి

వేములవాడ మున్సిపాలిటీని భాజపా కైవసం చేసుకోవడం ఖాయం. నిధులిచ్చేది మోదీ... తెచ్చేది నేను. మరి కాంగ్రెస్, భారాసకు ఎందుకు ఓట్లేయాలి?కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా అమలు చేశారా?. మహిళలకు రూ.2500, తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశారా? నిరుద్యోగ భృతి ఇచ్చారా? పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేశారు. కేంద్రం నిధులిస్తే కమీషన్లు దండుకున్నారు. మళ్లీ దొంగ హామీలతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మీ ముందుకు వస్తున్నారు. ఎందుకు ఓటేయాలంటూ ఆ రెండు పార్టీలను నిలదీయండి” అని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

# రంగంలోకి ఉద్దండులు

మొదటి పేజి తరువాయి

అగ్రనేతలు రంగంలోకి దిగుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఐదు రోజుల పాటు బహిరంగ సభల్లో పాల్గొంటారు, అవి ఎన్నికలు జరగని గ్రామీణ ప్రాంతాల్లో ఉంటాయి. భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ . కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా 8న నిర్మల్ రానున్నారు. భారాస మాత్రం ఆయా జిల్లాల్లోని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలకే ప్రచార బాధ్యతల్ని పూర్తిగా అప్పగించింది. పార్టీ ముఖ్యనేతలు కేటీఆర్, హరీశ్‌రావులు పర్యవేక్షించే అవకాశం ఉంది.

కాంగ్రెస్... 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న భారాస అత్యధిక స్థానాలు గెల్చుకోగా.. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ అన్ని కార్పొరేషన్లు, అత్యధిక పురపాలక సంఘాలను దక్కించుకోవడానికి గట్టి ప్రయత్నం చేస్తోంది. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా మంత్రులకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించింది. నోటిఫికేషన్ రాకముందు నుంచే మంత్రులతో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ నగరపాలక, పురపాలక సంస్థల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మంత్రులకు ఇప్పటికే దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి.. ఇన్‌ఛార్జి మంత్రుల పనితీరుకు ఈ ఎన్నికలు నిదర్శనంగా ఉంటాయని పేర్కొన్నట్లు తెలిసింది. దాంతో తమ నియోజకవర్గాల్లోని నగరపాలక, పురపాలక సంఘాలతోపాటు ఇన్‌ఛార్జులుగా ఉన్న చోట గెలిపించుకోవడానికి పెద్ద ఎత్తున ప్రచారానికి ఏర్పాట్లు చేసుకొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికలు జరిగే నగరపాలక, పురపాలక సంస్థల్లో కాకుండా సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఐదు రోజులపాటు రోజుకో సభలో పాల్గొనే అవకాశం ఉంది. బుధవారం మిర్యాలగూడకు సమీపంలోని గూడూరు గ్రామంలో జరిగే కార్యక్రమాలు, సభల్లో పాల్గొంటారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ వివిధ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన, వచ్చే మూడేళ్లలో చేపట్టే కార్యక్రమాలు, అలాగే అభివృద్ధి పనులకు కేంద్రం నిధులివ్వకపోవడం, భారాస ప్రభుత్వ వైఫల్యాలపై ఎక్కువగా ప్రచారం చేయనుంది. భాజపా... లోక్‌సభ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలు గెలుచుకొన్న భాజపా, ప్రస్తుతం జరిగే అర్బన్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలన్న ప్రయత్నాల్లో ఉంది. ఏడు నగరపాలక సంస్థలకు ఎన్నికలు జరుగుతుండగా, ఇందులో మూడు చోట్ల భాజపా ఎంపీలున్నారు. నిజామాబాద్‌లో ఎంపీతో పాటు ఎమ్మెల్యే కూడా ఉండగా, కరీంనగర్ నుంచి కేంద్రమంత్రి బండి సంజయ్, మహబూబ్‌నగర్ నుంచి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ మూడింటిపై భాజపా పూర్తిగా దృష్టి కేంద్రీకరించగా, జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ బుధవారం మహబూబ్‌నగర్ సభలో పాల్గొననున్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీ లక్ష్మణ్ తదితరులతోపాటు కేంద్రం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులు కూడా ప్రచారంలో పాల్గొననున్నారు. కరీంనగర్‌పై బండి సంజయ్ పూర్తిగా దృష్టి కేంద్రీకరించారు. బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై భాజపా ఛార్జిషీటు కూడా విడుదల చేసింది. అయితే పురపాలక సంఘాల్లో మాత్రం కొన్ని జిల్లాల్లోనే ఎక్కువగా దృష్టి కేంద్రీకరించే అవకాశాలున్నాయి. భారాస ఓటు బ్యాంకుకు గండి కొట్టేందుకు భాజపా గట్టిగా ప్రయత్నించే అవకాశం ఉంది.

# ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ

మొదటి పేజి తరువాయి

అందులో సాగు, ప్రాసెసింగ్, మార్కెటింగ్ సహా అన్నిటికి చోటు కల్పించాలని సూచించారు. లంబసింగిలో గిరిజనుల భాగస్వామ్యంతో కుంకుమ పువ్వు సాగుకు ముందుకొచ్చే సంస్థలకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. త్వరలోనే మామిడి ప్రాసెసింగ్ పరిశ్రమల యజమానులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. మంగళవారం సాయంత్రం ఆయన సచివాలయంలో వ్యవసాయ అనుబంధశాఖలపై సమీక్షించారు. ‘ఆంధ్రప్రదేశ్‌ను అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా మార్చే కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుట్టాలి. ప్రస్తుతం రాష్ట్రంలో 18 లక్షల మంది రైతులు 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చారు. దీన్ని 2030-31 నాటికి 40 లక్షల మంది రైతులు, 50 లక్షల ఎకరాలకు విస్తరించాలి’ అని చెప్పారు. ‘ప్రకృతి ఉత్పత్తుల సాగు నాణ్యత తెలిసేలా సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ సౌకర్యాలను జూన్ నాటికి కల్పించాలి. ప్రకృతి వ్యవసాయంపై సుభాష్ పాలేకర్‌తో రాష్ట్రమంతా శిక్షణ తరగతులు నిర్వహించాలి’ అని సూచించారు. విజయవాడలో పీపీపీ విధానంలో పూల మార్కెట్ నిర్మాణానికి చంద్రబాబు ఆమోదం తెలిపారు. డిజి రైతుబజార్ యాప్‌ను ఆయన ఆవిష్కరించారు. వ్యవసాయ యంత్ర పరికరాలకు సంబంధించి ఏపీ ఏఐఎంఎస్ యాప్, కిసాన్ డ్రోన్ యాప్‌లను ప్రారంభించారు. ఇందులో 9,512 యంత్రాలు ఉన్నాయని, రైతులు తమకు అవసరమైనవి వీటిద్వారా బుక్‌చేసి తీసుకోవచ్చన్నారు. అమెరికా, యూరోపియన్ దేశాలతో వాణిజ్య ఒప్పందాల వల్ల రాష్ట్రం నుంచి రొయ్యలు, ఎండుమిర్చి, మామిడి, వరి, ప్రాసెస్డ్ ఫుడ్ ఎగుమతులు పెంచుకునేందుకు అవకాశం కలిగిందని, అయితే నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని చంద్రబాబు చెప్పారు. ఎంవోయూ కుదుర్చుకున్న ఆహారశుద్ధి సంస్థలు త్వరితగతిన యూనిట్లు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలన్నారు. ‘మామిడి, కోకో, జీడి, కొబ్బరి తోటల్లో అంతర పంటల సాగుకు అవకాశాలున్నాయి. రైతుల్ని ఆ దిశగా ప్రోత్సహించాలి. అరటి ఎగుమతుల్లో వెనకబడ్డాం. దానిపై దృష్టి పెట్టాలి’ అని ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించి కేంద్ర విధానాలకు అనుగుణంగా రాష్ట్ర పాలసీలు ఉండాలని సూచించారు. ‘కుప్పంలో పూల పండగ నిర్వహించిన విధంగానే.. రాష్ట్రంలో సాగయ్యే పంటలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో పండగలు నిర్వహించాలి. పర్యాటక రంగ అభివృద్ధికి ఇది దోహదపడుతుంది. లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ పెరుగుతుంది. అవసరమైతే కేంద్రంతో మాట్లాడి వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ప్రత్యేక రైలు బోగీలు ఏర్పాటు చేసేలా చూడాలి. కవర్లతో మామిడికి నాణ్యత, మంచి ధర వచ్చింది. జామ, దానిమ్మ తదితర పండ్ల తోటలకూ దీన్ని అమలు చేయాలి’ అని పేర్కొన్నారు. సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సనాతన ధర్మంపై జరిగే దాడులను సహించేది లేదు

మొదటి పేజి తరువాయి

‘విజయ సంకల్ప్‘ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ ఆరాటపడుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా నోరు మెదపడం లేదని, ఆలయాల భూములు ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎందరో పోరాడారని అన్నారు. హైదరాబాద్ విముక్తి కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. వక్ఫ్ బోర్డును బలోపేతం చేసేందుకు చూస్తోందని అన్నారు. బలహీనవర్గాలకు న్యాయం జరగలేదని, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల నిధుల్లో ప్రభుత్వం కోత విధిస్తోందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల హామీలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు కూడా నెరవేరలేదని అన్నారు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను తెలంగాణ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్‌ఆర్ ట్యాక్స్ చెల్లించవలసి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అవినీతి, కమీషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని అన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ప్రాధాన్యత ఇస్తోందని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో రైల్వే పనులకు రూ.5,400 కోట్లకు పైగా కేటాయించామని, మూడు హైస్పీడ్ రైల్ రైళ్లను ఇచ్చామని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా మోదీ ప్రభుత్వం పట్ల ఆదరణ పెరుగుతోందని అన్నారు. ఈయూతో ఒప్పందం చేసుకుని దేశాభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు.

## బడ్జెట్‌లో లోపాలు చెప్పగలరా?
# రాహుల్‌గాంధీకి నిర్మలా సీతారామన్ సవాల్

ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సవాల్ విసిరారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమగ్రంగా లేదని రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సీతారామన్ మాట్లాడుతూ.. ఆయన చేసిన వ్యాఖ్యలకు ఎటువంటి ఆధారం లేదని అన్నారు. బడ్జెట్‌లో లోపాలు ఉన్నాయని చేస్తున్న ఆరోపణలను నిరూపించే అంశాలను కాంగ్రెస్ నేత తన ముందు నిలబడి చెప్పగలరా?అని సవాల్ చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలకు తగిన ఆధారాలు చూపించాలన్నారు. తమ ప్రభుత్వం యువత నైపుణ్యం, వ్యవస్థాపకత, కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై బడ్జెట్ లో ప్రధానంగా దృష్టి సారించిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. దేశంలో అభివృద్ధి చెందుతున్న కార్మిక మార్కెట్ అవసరాలను తీర్చడానికి వ్యవసాయం, గ్రామీణ ఉపాధి, యువతకు ఉపాధి శిక్షణ కేంద్రాలు వంటి వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై రాహుల్ గాంధీ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమగ్రంగా లేదని.. దేశం ఎదుర్కొంటున్న నిజమైన సంక్షోభాలపై దృష్టి సారించలేకపోయిందని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాలు లేవని, తయారీ రంగం పతనమవుతోందని ఆరోపించారు. పెట్టుబడిదారులు పెట్టుబడులను ఉపసంహరించు కుంటున్నారన్నారు. రైతుల ఇబ్బందులు, ప్రపంచ దేశాల నుంచి తగులుతున్న ఎదురు దెబ్బలు వంటి అంశాలను ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

# రేవంత్ రెడ్డికి ఇచ్చిన సర్టిఫికెట్ వెనక్కి తీసుకోవాలని హార్వర్డ్ వర్సిటీకి లేఖ పంపాను: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ ఇటీవల జారీ చేసిన సర్టిఫికెట్‌పై తీవ్ర వివాదం రేగింది. ఈ సర్టిఫికెట్‌ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, అదే యూనివర్సిటీ పూర్వ విద్యార్థి, బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గురువారం హార్వర్డ్ అధ్యక్షుడికి, డీన్‌కు ఘాటైన ఈ-మెయిల్ పంపారు. దేశంలోనే అత్యధికంగా 89 క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న, ఓటుకు నోటు కేసులో ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా దొరికి జైలు జీవితం గడిపిన వ్యక్తికి హార్వర్డ్ సర్టిఫికెట్ ఇవ్వడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రవీణ్ కుమార్ తన లేఖలో సీఎం రేవంత్ రెడ్డి ట్రాక్ రికార్డును ప్రస్తావిస్తూ తీవ్రమైన ఆరోపణలు చేశారు.

# నగరం మండలంలో పలు అభివృద్ధి నిర్మాణాలకు భూమి పూజ



రేపల్లె ఫిబ్రవరి 05 యువతరం న్యూస్: నగరం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం శంకుస్థాపన నిర్వహించారు. మండలంలోని కొలగాని వారిపాలెం పంచాయతీ నాగిశెట్టి వారిపాలెం గ్రామంలో ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ నిధులు రూ. 10 లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ భూమి పూజ నిర్వహించారు. వడ్డాణవారి పాలెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 10 లక్షల తో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కరించాలి



రేపల్లె ఫిబ్రవరి 05 యువతరం న్యూస్: త్వరలో నిర్వహించనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పింఛనుదారులకు రావలసిన బకాయిల గురించి మాట్లాడి సమస్యను పరిశీలించాలని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ కు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజిఈఏ) నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ ఆదేశాల మేరకు గురువారం మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఈ సందర్భంగా శివప్రసాద్ హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో బాపట్ల జిల్లా ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె రోశయ్య, ప్రధాన కార్యదర్శి పసుమర్తి శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా సహాయ ప్రెసిడెంట్ పద్మావతి, బాపట్ల జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం కిషోర్, రేపల్లె తాలూకా అధ్యక్షుడు రాజేష్ బాబు, కార్యదర్శి సిహెచ్ రాఘవరావు ఉన్నారు.

# 200 రోజులు పని దినాలు కల్పించాలి

## ఎంపీడీవో చంద్రశేఖర్ కు వినతి పత్రం



పాములపాడు ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: పాములపాడు మండలం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చకుండా అలాగే కొనసాగించాలని ఉపాధి కూలీలకు 200 రోజుల పని దినాన్ని కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం నాయకులు ఎస్ బాలయ్య టి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ఎంపీడీవో చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎనర్జీ ఎస్ పేరును వి బి జి రాంజీగా పేరు మార్చడం విడ్డూరంగా ఉందన్నారు వలసలను నివారించి గ్రామీణ ప్రాంతాలలో వెంటనే ఉపాధి పనులు ప్రారంభించాలన్నారు రాష్ట్రాల వాటా లేకుండా పూర్తిగా కేంద్ర ప్రభుత్వం మే భరించాలని ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయల వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పనిచేసే ప్రదేశాలలో కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని ప్రమాదవశాత్తు మరణించే ఉపాధి కూలీలకు 10 లక్షల ప్రమాద బీమా వర్తింపజేయాలని కేంద్ర ప్రభుత్వంలో ప్రవేశపెట్టే బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ రమణ వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

# డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ని కలసిన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు



డోన్ ప్రతినిధి ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులతో ముడిపడి ఉన్న పలు ఆర్థిక అంశాలను వారు ప్రస్తావించారు. ముఖ్యంగా పేరుకుపోయిన బకాయిల చెల్లింపు, రావలసిన ఆర్థిక ప్రయోజనాల విడుదల,వేతన సవరణ తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ.....ఈ అంశాలను తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా సందర్భానుసారంగా శాసనసభలో కూడా ప్రస్తావిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# డోన్ సింగిల్ విండో గా ప్రమాణ స్వీకారం చేసిన చనుగొండ్ల శ్రీరాములు

## ముఖ్య అతిథులుగా హాజరైన డోన్ ఎమ్మెల్యే కోట్ల



డోన్ ప్రతినిధి ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: డోన్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సింగిల్ విండో చైర్మన్‌గా ఎన్నికైన శ్రీ చనుగొండ్ల శ్రీరాములు మరియు కమిటీ సభ్యుల గోసాని పల్లి మల్లికార్జున, ఓబులాపురం సుంకన్న, ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,హాజరై, నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ మరియు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....రైతుల అభివృద్ధే లక్ష్యంగా సహకార సంఘాలు పనిచేయాలని, ప్రభుత్వం రైతు సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. డోన్ ప్రాంత రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సింగిల్ విండో ద్వారా రైతులకు రుణాలు,ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా కమిటీ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కోట్రికే ఫణిరాజ్, వలసల రామకృష్ణ, డోన్ టౌన్ టిడిపి అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్, డోన్ మున్సిపల్ మాజీ చైర్మన్ కోట్రికే హరికిషన్, హరికృష్ణ, రాష్ట్ర శాలివాహన సంగం డైరెక్టర్ సుధాకర్,డోన్ మండల టిడిపి ఉపాధ్యక్షుడు ధర్మారం సంజీవుడు, శేషిరెడ్డి, ఓం ప్రకాష్ కొచ్చేరువు పెద్ద నాయకు,కొచ్చేరువు సాంబశివుడు, కూటమి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత









పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

అందరూ సమన్వయంతో పని చేయాలి

ట్రాఫిక్ నియంత్రణ, రూట్ బందోబస్తు అత్యంత కీలకం

ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: 2026 ఫిబ్రవరి 6 న ( శుక్రవారం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరు మండలం , కలుగొట్ల గ్రామంలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో కలుగొట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి బహిరంగ సభ దగ్గర కు బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసు అధికారులకు, సిబ్బందికి కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పలు సూచనలు, సలహాలు చేసి దిశా నిర్దేశం చేశారు. సిఎం పర్యటనలో క్షేత్రస్థాయి అధికారుల నుండి క్రింది స్థాయి సిబ్బంది వరకు సెక్టార్ల వారీగా అప్రమత్తంగా ఉండాలన్నారు. కేటాయించిన విధులలో భాద్యతయుతంగా ఉండాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి పర్యటించే రూట్ ఁ రూఫ్ - టాప్ ప్రాంతాలలో, సిఎం కాన్వాయ్, హెలిప్యాడ్, సభ ప్రాంగణం తదితర ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే మఫ్టీ పోలీసులు , స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు , పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా భద్రత పరంగా పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ట్రాఫిక్ నియంత్రణ , రూట్ బందోబస్తు అత్యంత కీలకమన్నారు. ముఖ్యమంత్రి పర్యటించే మార్గాల్లో సిబ్బంది పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. చేయకూడనవి, చేయవలసిన వాటి గురించి తెలిపారు. అనంతరం కర్నూలు ఎస్పీ హెలిప్యాడ్ నుండి సభా ప్రాంగణం వరకు సీఎం కాన్వాయ్ రిహార్సల్స్ ట్రయల్ రన్ ను పరిశీలించారు. కాన్వాయ్ రిహార్సల్స్ ట్రయల్ రన్ లో భద్రతా పరమైన అంశాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు యుగంధర్ బాబు, కృష్ణమోహన్ , కర్నూలు, కడప, నంద్యాల, అన్నమయ్య జిల్లాల డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డిఎన్ఆర్ విజయ పదం స్టడీ మెటీరియల్ ఉచిత పంపిణీ



ముఖ్య అతిథిగా విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు



ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: ములుగు జిల్లా వాజేడు మండలంలోని వాజేడు నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం డిఎన్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో రూపొందించిన డిఎన్ఆర్ విజయ పదం ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్ ఉచిత పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, వాజేడు మండలంలోని సమస్త ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు విజయపథం స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది.కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వాజేడు విద్యాశాఖ అధికారి తేజవత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,,,విద్యార్థుల దేశానికి తరగని నిధి వారి భవిష్యత్తును తీర్చిదిద్దడమే మన ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు,విద్యాదానం మహాదానం అనే సంకల్పంతో గత 17 సంవత్సరాలుగా ములుగు జిల్లాలో గుణాత్మక విద్యాభివృద్ధి కోసం డిఎన్ఆర్ ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు, రాష్ట్రంలోని వివిధ విషయ నిపుణులు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించబడిన ఈ స్టడీ మెటీరియల్ పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతతో పాటు అత్యుత్తమ మార్కులు సాధించేలా ప్రత్యేకంగా రూపకల్పన చేయబడిందని ఆయన వివరించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం వంటి అన్ని సబ్జెక్టులను కవర్ చేస్తూ పబ్లిక్ పరీక్షల నమూనాకు అనుగుణంగా స్వీయ అభ్యసనానికి అనుగుణంగా ఈ స్టడీ మెటీరియల్ రూపొందించినట్లు తెలిపారు, జడ్.పి.హెచ్.ఎస్ వాజీడు నాగారం పదవ తరగతి విద్యార్థులు 26, జడ్పీహెచ్ఎస్ ధర్మవరం 10వ తరగతి విద్యార్థులు 14 స్టడీ మెటీరియల్ను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు, జడ్పీహెచ్ఎస్ వాజీడు నాగారం ప్రధానోపాధ్యాయులు ఆనందరావు మాట్లాడుతూ,, డిఎన్ఆర్ విజయ పదం స్టడీ మెటీరియల్ను జిల్లా విద్యాశాఖ అమలు చేస్తున్న ప్రత్యేక కార్యాచరణ అనుసంధానం చేసుకొని క్రమ పద్ధతిలో పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు, ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు చదువులో మెలకువలు జీవన నైపుణ్యాల ప్రాధాన్యతను వివరించి విద్యార్థులను స్ఫూర్తిదాయక ప్రసంగంతో ఉత్తేజపరిచారు,మారుమూల గిరిజన ఏజెన్సీ ప్రాంతంలో డిఎన్ఆర్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు, డిఎన్ఆర్ ట్రస్ట్ ఆశిస్తున్న గుణాత్మక విద్య లక్ష్యాల సాధనకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమిష్టిగా పనిచేస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తారని తెలిపారు, కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తేజవత్ వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు, నునావత్ శ్రీకాంత్, బొగ్గం కుమార్ బాబు, కంచు ప్రభాకర్, వశ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమం






ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గురువారం ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆశా డే,కార్యక్రమం నిర్వహించారు, ఆశా కార్యకర్తల నెలవారి రిపోర్టును పరిశీలించడం జరిగింది,జాతీయ కుష్టి నిర్మూలన కార్యక్రమంస్పర్శ కుష్టి వ్యాధి అవగాహన కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13వ తారీకు వరకు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్లో గ్రామాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఎదిర వైద్య అధికారి డాక్టర్ వైద్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు సమావేశంలో తెలియ పరచడం జరిగింది క్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పవన్ కళ్యాణ్ ఆరోగ్యశాఖ సిబ్బంది,ఆశాకార్యకర్తలుసమావేశంలో పాల్గొనడం జరిగింది.

# తాత్కాలిక మున్సిపల్ కార్యాలయానికి ప్రవేశ పూజ

## సోమవారం నుండి పూర్తి సేవలు అక్కడి నుంచే

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





ప్రతినిధి ప్రతినిధి ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: కర్నూలులోని వెంకటరమణ కాలనీ ఫ్రైడ్ ప్లాజాలో నగరపాలక సంస్థ తాత్కాలిక కార్యాలయానికి గురువారం కమిషనర్ పి.విశ్వనాథ్ ప్రవేశ పూజ నిర్వహించారు. నూతన కార్యాలయ భవనంనిర్మాణంలో భాగంగా ఎన్.ఆర్.పేటలో ఉన్న ప్రస్తుత మున్సిపల్ కార్యాలయ కూల్చివేత పనులు ప్రారంభించాల్సి ఉన్న నేపథ్యంలో, ప్రస్తుత కార్యాలయాన్ని అశోక్‌నగర్ పంప్ హౌస్‌కు ఆనుకుని వెంకటరమణ కాలనీ ప్రధాన రహదారిలోని కేఎంసి ఫ్రైడ్ ప్లాజాకు తరలిస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. సోమవారం నుంచి వెంకటరమణ కాలనీలోని కేఎంసి ఫ్రైడ్ ప్లాజా నుంచే నగరపాలక సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలు ఈ మార్పును గమనించి సంబంధిత సేవలను అక్కడే పొందాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, కార్యదర్శి నాగరాజు, డిసిపి వెంకటరమణ, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈఈలు పవన్ కుమార్ రెడ్డి, శ్రీనివాసన్, కృష్ణలత తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి సహకరించాలి

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

## 340-సి రహదారిలో ఆస్తి కోల్పోయే యజమానులతో సమావేశం







కర్నూలు మున్సిపాలిటీ ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: నగర పరిధిలో దామోదరం సంజీవయ్య కూడలి నుండి కెవిఆర్ గార్డెన్స్ వరకు చేపట్టనున్న 340-సి రహదారి విస్తరణలో ప్రభావితమయ్యే ఆస్తి యజమానులు నగరాభివృద్ధికి స్వచ్ఛందంగా సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ కోరారు. గురువారం చెక్‌పోస్ట్ సమీపంలోని సంతోషి ఫంక్షన్ హాల్లో ఎన్‌హెచ్-340 రహదారిలో ప్రభావిత ఆస్తి యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నగర భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారి విస్తరణ అత్యంత కీలకమని, పనులను త్వరితగతిన ప్రారంభించేందుకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఎవరూ నష్టపోకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఆస్తులు కోల్పోతున్న వారికి టిడిఆర్ బాండ్ల రూపంలో, భవనాలకు నగదు రూపంలో తగిన పరిహారం అందజేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కొందరికి టిడిఆర్ బాండ్లు అందజేసినట్లు పేర్కొంటూ, మిగిలిన వారికి కూడా త్వరలో అందించనున్నట్లు వెల్లడించారు. మెరుగైన రవాణా సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, సమగ్ర నగరాభివృద్ధి కోసం ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రభావితుల్లో ఇప్పటికే ఏడుగురికి టిడిఆర్ బాండ్లు అందజేసినట్లు తెలిపారు. మరో 20 మందికి పంపిణీ చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. పత్రాలన్ని సమర్పించి ప్రభావితులందరూ ఒకేసారి సహకరిస్తే పరిహారం పంపిణీ త్వరగా పూర్తి చేసి, రహదారి విస్తరణ పనులను వేగంగా ప్రారంభించవచ్చని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసిపి వెంకట రమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు అభినయ్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవగుడి భూపేష్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం విజయవంతం చేద్దాం

## టిడిపి ఎస్సీ సెల్ నాయకులు

## మిద్దె మురళి




పులివెందుల ఫిబ్రవరి 05 యువతరం న్యూస్:- 7వ తేది శనివారం ఉదయం 10 గంటలకు కడప నగరంలోని సున్నం బట్టీల సమీపంలో నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో అత్యంత వైభవంగా జిల్లా అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం జరగనుంది. ఈ సందర్భంగా తొండూరు మండలం మదూరు గ్రామం తన స్వగృహమునందు మిద్దె మురళి మాట్లాడుతూ.... చదిపిరాళ్ల రాజకీయ వారసుడిగా 2021 సంవత్సరంలో జమ్మలమడుగు టిడిపి ఇంచార్జ్ గా బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి ప్రతి ఒక కార్యకర్తకు అండగా ఉంటూ ప్రతి పేదవారి వారి సమస్యలు తీరుస్తూ అండగాఉంటూ రాజకీయంగా అంచలంచెలుగా ఎదిగి కడప ఎంపీగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోవడం జరిగింది. అయినా కూడ ఎక్కడ జంకకుండా పేదవారి సమస్యలు తీరుస్తూ కార్యకర్తలకు అండగా ఉంటూ యువతి యువకులకు ఉపాధి చూపిస్తూ మరియు అభివృద్ధి చేస్తూ ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నారా లోకేష్ లు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు ఏవి అప్పజెప్పిన అందరినీ కలుపుకొని విజయవంతం చేస్తూ ఉన్నారు. పార్టీ గుర్తించి కడప జిల్లా టిడిపి అధ్యక్షులుగా నియమించడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని జిల్లాలో టీడీపీకి దిశా నిర్దేశం చేసే రాజకీయ ఘట్టంగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. కడపలో నూతనంగా నిర్మించిన పార్టీ కార్యాలయంలో ఆవరణలో భూపేష్ రెడ్డి తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులంతా కూడా అదే రోజు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కావున టిడిపి కుటుంబ సభ్యులు,టిడిపి అభిమానులు, దేవగుడి కుటుంబ అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలి అని వారన్నారు.

# కడప గడ్డ సాక్షిగా.. హక్కుల వేట మొదలైంది!




**5న రెండో రోజు – ఆమరణ నిరాహార దీక్ష**

**కడప డిపిటిఓ ఆఫీసు సాక్షిగా మన సత్తా చాటుదాం..!**

కడప ప్రతినిధి ఫిబ్రవరి 05 యువతరం న్యూస్: మన హక్కులను కాలరాస్తుంటే.. మన కడుపులు మండుతుంటే.. ఇంకా మౌనంగా ఉండటం మన వల్ల కాదు..! మన కన్నీళ్లు తుడవని ఆ కుర్చీలను కదిలించే వరకు, మన గోడు వినని ఆ అధికారుల నిరంకుశత్వం నశించే వరకు మన పోరాటం ఆగదు.

గుర్తుంచుకోండి :- మన ఐక్యతే మన ఆయుధం. మన నిరసనే మన విజయం!

దీక్షా స్థలం :- కడప డిపిటిఓ ఆఫీస్ వద్ద.

లక్ష్యం :- న్యాయమైన హక్కుల సాధన – కుటుంబాల భవిష్యత్తు పరిరక్షణ.

హెచ్చరిక :- ఫిబ్రవరి 14 – ఆర్టీసి చక్రం ఆగుతుంది..!

అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరవాలి. ఫిబ్రవరి 14 లోపు స్పందన లేకపోతే.. రీజినల్ వ్యాప్తంగా ఆర్టీసి చక్రాన్ని అడ్డుకుంటాం..! సమ్మెకు సై అంటాం..! "ప్రాణత్యాగానికైనా సిద్ధం.. కానీ హక్కులను వదులుకోవడానికి సిద్ధం లేదు..!" అధికారి నిరంకుశత్వం నశించాలి – ఉద్యోగుల న్యాయం గెలవాలి..! మా ప్రాణాలు పణంగా పెడతాం.. మా సమస్యలు తీరే వరకు పోరాడుతాం..!

సమరానికి సై.. సమ్మెకు జై !

వర్ధిల్లాలి ఎన్ ఎం యు ఎ.. వర్ధిల్లాలి ఉద్యోగుల ఐక్యత! రండి ఉద్యోగులారా ! వందల సంఖ్యలో కదలి రండి. మన గొంతుకను స్టేట్ దాకా వినిపిద్దాం.... 1. పివి.శివారెడ్డి ఎన్ ఎం యు ఎ రాష్ట్ర అధ్యక్షులు, 2. కోడూరు సుబ్బారావు ఎన్ ఎం యు ఎ కడప జోనల్ అసిస్టెంట్ సెక్రటరీ, 3. సూరా జనార్ధన్ రావు ఎన్ ఎం యు ఎ జోనల్ కమిటీ నాయకులు, 4. ఎస్ఎం. వెల్లి ఎన్ ఎం యు ఎ జోనల్ ప్రచార కార్యదర్శి, 5. ఎస్. నాగముని ఎన్ ఎం యు ఎ జిల్లా అధ్యక్షులు, 6. పి. సుధాకర్ ఎన్ ఎం యు ఎ రీజనల్ కార్యదర్శి అన్ని డిపోల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను భూమి లేని గ్రామీణ పేదలకు పంపిణీ చేయాలి

**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి**



మైలవరం ఫిబ్రవరి 05 యువతరం న్యూస్: కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి జి రామ్ జి పథకాన్ని తెచ్చి పేదలకు అన్యాయం చేసే విధంగా చర్యలు చేపడుతుందని ఇది సరైనది కాదని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించి భూమిలేని పేదలందరికీ భూములు పంచాలని పని దినాలు పెంచాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమి పంపిణీ సాధనకై ఈనెల 25న జమ్మలమడుగులో సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సుకు భూమిలేని పేదలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వీరనాల శివ నారాయణ పిలుపునిచ్చారు. భూ సదస్సుకు సంబంధించి కరపత్రాలను మైలవరంలో ఆవిష్కరించారు. 2005 నా మహాత్మ గాంధీ జాతీయ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ఉపాధి హామీ పథకాన్ని నాడు వామపక్షాల పోరాటంతో యూపీఏ వన్ గవర్నమెంట్ ప్రారంభించిందని ఏడాదికి వంద రోజులు పని దినాలు కల్పిస్తూ 2006 ఫిబ్రవరి 2న 90 శాతం కేంద్రం 10 శాతం రాష్ట్రాల నిధులతో అమలు చేశారు అన్నారు. దీని ద్వారా 20 సంవత్సరాలు పనిని కోట్ల గ్రామీణ పేదలకు 22 కోట్ల పని దినాలు ఏడాదికి లక్ష్యం 35 వేల కోట్ల నిధులతో గ్రామీణ భారత్ అట్టడుగు పేద వర్గాలకు ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ మేటీలు కూలీలకు ఉపాధి కల్పించారన్నారు.గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధిగా ఈ ఉపాధి హామీ పథకం పనులు పరోక్షంగా ఉపయోగపడేది అన్నారు. కానీ నేడు కేంద్ర ప్రభుత్వం నూతన జి రాంజీ ఉపాధి హామీ పథకాన్ని తెచ్చి 80 వేల కోట్లకు నిధులు తగ్గించి ఏనుగు మింగిన ఎలకపండు చందంగా మార్చి రాష్ట్రాలపై నిధుల భారం వేస్తూ తన ప్రాధాన్యత బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పు ఉంటుందన్నారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగులకు అన్యాయం జరిగే విధంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతంలో భూమి లేక ఇంటి స్థలాలు లేక ఇప్పటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. వేల ఎకరాలు సోలార్ పరిశ్రమల పేరుతో కార్పొరేట్ కంపెనీలకు భూములు ధారాదత్తం జరుగుతున్నాయని సామాన్య మద్దతు తరగతి పేదలకు ప్రభుత్వం ఎకరా భూమి ఇవ్వాలంటే భూమి లేదని చెప్పేసి తప్పించుకునే పరిస్థితి నెలకొంది అని కావున గ్రామీణ పేద మధ్య తరగతి ప్రజలకు అర్హులైన ప్రతి ఒక్కరికి భూ పంపిణీ జరగాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కావున ప్రభుత్వ భూములను భూములను గ్రామీణ పేదలకు పంపిణీ చేయాలని అలాగే మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న జమ్మలమడుగులో భూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సుకు జిల్లా నాయకత్వం హాజరవుతున్నారని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సంజీవ రాయుడు లక్ష్మీనారాయణ కొండయ్య నాయకులు గొరిగే కృష్ణ నారాయణ పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 8వ తేదీన కడపలో జరుగు బీసీ సదస్సును జయప్రదం చేయండి

**ఎం వి. సుబ్బారెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**

ఎర్రగుంట్ల ఫిబ్రవరి 05 యువతరం న్యూస్: స్థానిక సిపిఐ కార్యాలయం యందు బీసీ సోదరులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సుబ్బారెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయి. గత స్థానిక సంస్థలలో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బీసీలు కోల్పోయారన్నారు. పక్క రాష్ట్రమైన తెలంగాణలో జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టి అందుకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించింది. అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్ లో కూడా జన గణనలో కుల గణన చేపట్టి, కులాల ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నది. పౌరులందరికీ సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం, హోదాలోనూ అవకాశాల్లోనూ సమానత్వం ఇవి భారత రాజ్యాంగంలో మొదటి పేజీలో మనకు మనం రాసుకున్న మూల సూత్రాలు ఈ మహోన్నత లక్ష్యాలతో ఒక న్యాయపూర్వక సమాజాన్ని నిర్మించాలని సంకల్పించి 76 సంవత్సరాలు కావస్తున్న ఈ లక్ష్యసాధనకు అవసరమైన సమగ్ర కుల గణన ఇప్పటికీ జరగలేదంటే ఎవరు ఎంత వెనుకబడి ఉన్నారు..? ఎవరికి ఎంత అన్యాయం జరుగుతోంది..? మన రాజ్యాంగ లక్ష్యాలు ఎంత దూరంలో ఉన్నాయి.. ప్రశ్నలకు సమాధానాలు మనకు డేటా లేకపోవడం వలన తెలియడం లేదు. కులాల వారీగా సామాజిక, ఆర్థిక స్థితిగతులు, సంపద పంపిణీ మరియు అవకాశాల అసమానతలు స్పష్టంగా తెలియకుండా పోయాయి. ఫలితంగా వెనుకబడిన వర్గాల బీసీ జాబితాలో ఉన్న కులాలు రాజకీయ శక్తి, విద్య, ఉద్యోగాలుబిమరియు ఆర్థిక సామాజిక స్థితిగతులు, సంపద పంపిణీ మరియు అవకాశాల సమానత్వాన్ని తెలుసుకునే విధంగా సమగ్రంగా జరిపించాలి. కుల గణన జరగడం వల్ల లభించే ప్రయోజనాలు అణగారిన వర్గాలకు రావలసిన రిజర్వేషన్లు మరియు సామాజిక కార్యక్రమాలు మరింత లక్ష్య బద్ధంగా అమలు చేయవచ్చు. కుల వ్యవస్థ ద్వారా ఏర్పడుతున్న అడ్డంకులను గుర్తించి పరిష్కరించవచ్చు. దాగివున్న కఠిన వాస్తవాలను సమాజం ముందు పెట్టవచ్చు. ఈ నేపథ్యంలో ఈ నెల 8వ తారీఖున కడపలోని బీసీ భవన్ లో జరుగుతున్న బీసీ సదస్సుకు




పెద్ద ఎత్తున బీసీ సోదరులు హాజరు కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఎర్రగుంట్ల మండల సమితి పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం కార్యక్రమంలో బీసీ నాయకులు గుడిపాటి నరసింహులు, సాకే రాధాకృష్ణ, చిల్ల వెంకటనారాయణ, దేరంగుల శ్రీనివాసులు, ఎం ఆంజనేయులు, కొమ్మ సహదేవుడు పాల్గొన్నారు.

# విధ్వాంసం సృష్టించే కంపెనీలు మాకొద్దు ప్రజలే కేంద్రంగా అభివృద్ధి కావాలి

**భూ సేకరణ కోసం జరిగే సర్వేలను తక్షణమే నిలిపివేయాలి**

**భూసేకరణ ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలి**

**మీ కంపెనీలు మాకొద్దు**

**మా భూములు లాక్కోవద్దు**

**మల్లం, ఆర్. శివరాంపురం, ఆర్. భీమవరం గ్రామ ప్రజలు తిరుగుబాటు.**





అనకాపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: బుచ్చయ్య పేట మండలం ఆర్. భీమవరం, ఆర్. శివరాంపురం, మల్లం పంచాయతీలలో భూసేకరణ చేసి పరిశ్రమలు ఏర్పాటు కోసం చేస్తున్న ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని బుధవారం నాడు మల్లం గ్రామంలో సర్వే చేయడానికి వచ్చిన సర్వేలను, వీఆర్వోలను ప్రజలు అడ్డుకొని సర్వే ఆపాలని చెప్పడం జరిగింది. ప్రజలు కచ్చితంగా తమ అభిప్రాయాన్ని చెబుతూ భూసేకరణ వద్దు , మా భూములు లాక్కోవద్దు, మా బ్రతుకులు బుగ్గిపాలు చేయొద్దు అని గతంలో కూడా ఎమ్మార్వో గారికి, అలాగే కలెక్టర్ గారికి ప్రజలంతా వెళ్లి విన్నవించుకోవడం జరిగింది. అయినా సరే మళ్లీ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా దుందుడుకుగా ఎమ్మార్వో గారు భూముల మీదకు రావడం జరుగుతుంది. కాబట్టి తక్షణమే ఈ ఎంజాయ్మెంట్ సర్వేలను ఆపాలని ఈరోజు ఆర్. శివరాంపురం, అప్పంపాలెం గ్రామాల్లో ప్రజలంతా నిరసనలు తెలియజేశారు. పట్టాదారు పాసుపుస్తకాలు రీ – సర్వే వెరిఫికేషన్, కరెక్షన్స్ చేయాలంటే సంబంధిత రైతుల కంప్లైంట్లు స్వీకరించి వాటి ఆధారంగా మాత్రమే భూ యజమానుల సమక్షంలో ఆ రైతుల సంబంధించిన భూమిలో మాత్రమే సర్వే చేయాలి కానీ మొత్తం సర్వేని చేయడానికి వీల్లేదు. అని ఎమ్మార్వో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్. శివరాంపురం, ఆర్.భీమవరం, మల్లం పంచాయతీ సర్పంచ్లు, పెద్దలు, రైతు కూలీ సంఘం ఆంధ్ర ప్రదేశ్ జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు, పంచాయతీ సర్పంచులు బలిన అమ్మినాయుడు, నమ్మి అప్పలరాజు, బర్ల శివ, గ్రామాల నాయకులు చెల్లపు రమణ, బీర గోవిందా,గొలగాని లోవరాజు, చందక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ కు ఎంపికైన 7 గురు విద్యార్థులు




పాములపాడు ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలింపియాడ్ 2025-26 పరీక్షల్లో శ్రీ వివేకానంద విద్యా విహార్ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభను కనబరిచి 3 గోల్డ్ మెడల్స్ సాధించారు. అలాగే జోనల్ స్థాయిలో మరో ఏడు మంది విద్యార్థులు డిస్టింక్షన్ లెవెల్ టూ కి ఎంపికయ్యారు.72 దేశాల్లో 96,466 పాఠశాల ల్లో సైన్స్ ఒలంపియాడ్ ఫెడరేషన్ నిర్వహించిన ఈ పోటీలో లెవెన్ వన్ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు లెవెల్ 2 2025-26 కు అర్హత సాధించారు. ఈ నెల 8వ తారీఖున కర్నూల్ లోని మాంటిసోరి ఏ క్యాంపు హైస్కూల్లో యస్ ఓ యఫ్ ఎగ్జామినేషన్ సెంటర్ లో జాతీయస్థాయి పరీక్షల్లో పాల్గొనడానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా 4వ, 6వ, 7వ, 9వ తరగతుల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో ఎంపికై పాఠశాలకు గర్వకారణమయ్యారు అలాగే అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్ తో పాటు.. నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ వంటి ఇతర ఒలింపియాడ్ పరీక్షల్లో కూడా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం విశేషం. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థుల్లో 4వ తరగతి -- ఎం. ధోయా జాక్షి జూటూరు 6వ తరగతి , జి. వెంకట ఫణీంద్ర, తూడిచర్ల. వి. సింధు కృష్ణా నగర్, పి. వైష్ణవి తూడిచర్ల. జి.తమన్ బన్నూర్ బి. నాగేంద్రుడు పాములపాడు. 9వ తరగతి -- కె. కావ్య చెలిమిళ్ల గ్రామాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు అంతర్జాతీయసైన్స్ ఒలంపియాడ్ లో గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు. దీ.నాగేంద్రుడు. 6 వ తరగతి,.వి.సింధు 6 వ తరగతి.4 వ తరగతి యం.తోయ జాక్షి వ్యక్తిగత గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని కరస్పాండెంట్ ఆర్ యస్ ఆర్ గోపాల్ ఆకాంక్షించారు. విద్యార్థుల విజయంలో తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల మార్గదర్శనం కీలక పాత్ర పోషించిందని తెలిపారు.

# వక్ఫ్ బోర్డు రాష్ట్ర కార్యాలయం వద్ద వైయస్ ఆర్ సీపీ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో నిరసన

**వక్ఫ్ బోర్డు ఆస్తులను కూటమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన**



కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: నిరసనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ , ఎమ్మెల్సీ రుహుల్లా , గుంటూరు నగర వైయస్ఆర్ సీపీ అధ్యక్షురాలు నూరి ఫాతిమా, వైయస్ సీపీ మైనార్టీ సెల్ సభ్యులు **మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ..**

ముస్లిం, మైనార్టీల ఆస్తులను , హక్కులను కాపాడతామని చంద్రబాబు చెప్పాడు, ఎన్నికల్లో దొంగ హామీలిచ్చి అధికారంలోకి వచ్చారు, నూతన వక్ఫ్ బోర్డు చట్టాన్ని అడ్డుకోకుండా లోక్ సభలో మద్దతిచ్చారు, సీఆర్డీఏ పరిధిలో ల్యాండ్ పూలింగ్ కోసం 50 వేలు ఎకరాలు తీసుకున్నారు, 300 ఎకరాలు ఏపీఐఐసీకి దొరకలేదా? మా ముస్లింల భూములే కనిపించాయా? వక్ఫ్ బోర్డు , ముస్లిం సమాజం అనుమతి లేకుండా భూములు లాక్కుంటున్నారు, ప్రభుత్వం తన ఆలోచనను విరమించుకోక పోతే న్యాయస్థానాల్లో పోరాడుతాం. గుంటూరు నగర వైయస్ఆర్ సీపీ అధ్యక్షురాలు నూరి ఫాతిమా మాట్లాడుతూ.. కూటమి పాలనలో మైనార్టీలు బలవుతున్నారు, గుంటూరు పట్టణంలో వక్ఫ్ ఆస్తులను కాజేయాలని చూస్తోంది, వక్ఫ్ ఆస్తుల జోలికి వస్తే ఊరుకునేది లేదు

**ఎమ్మెల్సీ రుహుల్లా మాట్లాడుతూ...**

మైనార్టీల స్థలాలను కూటమి ప్రభుత్వం దోచుకుంటోంది, మైనార్టీల మీద ప్రేమ ఉంటే వారికి ఉపయోగపడే పనులు చేయండి, 2029లో వచ్చేది జగన్ మోహన్ రెడ్డే, వక్ఫ్ ఆస్తులు పీపీపీ మోడ్ లో తీసుకున్న వారి దగ్గర నుండి వెనక్కి తీసుకుంటాం, మైనార్టీల భూములను తీసుకుంటే అల్లా క్షమించరు.

# చోడవరం నియోజకవర్గం పరిధి లో రూ.10 కోట్లతో పల్లె రోడ్లకు మహర్దశ

అనకాపల్లి బ్యూరో ఇంచార్జ్ ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: చోడవరం నియోజవర్గంలో పలు రోడ్లు నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయినట్లు చోడవరం నియోజవర్గం శాసనసభ్యులు కెఎస్ఎ న్ఎస్ రాజు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ చోడవరం నియోజకవర్గం లో వున్నా ఈ గ్రామాల్లో ఉన్న రోడ్లు వివరాలు చోడవరం నుండి కసింకోట రోడ్డు వయా పిఎస్ పేట తిమ్మన పాలెం 9.82 కిలోమీటర్స్ రోడ్డు రెండు కోట్ల 35 లక్షలు రూపాయలు అలాగే చోడవరం తిమ్మన పాలెం రోడ్డు టు ఆర్ ఇ సి రోడ్డు వయా పోలేపల్లి 9 కిలోమీటర్ల రోడ్ కు రెండు కోట్ల 76 లక్షలు చోడవరం మండలం రాయపురాజుపేట నుండి అంబే రుపురం 2:30 కిలోమీటర్లు రెండు కోట్లు నిధులు కొంతలం ఐదు పాయింట్ 5.876 కిలోమీటర్స్ రెండు కోట్ల నిధులు అలాగే రోలుగుంట మండలం కేవీ రోడ్డు టు వయా పెద మదిన గొన్నెంపుడి 9.2 కిలోమీటర్లు కోటి 6 లక్షలు నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.రాజు తెలిపారు ఈ పనులు మొదలుపెట్టి ఈ పరిధిలో ఉన్న రోడ్లన్నీ కూడా పనులు జరుగుతాయని తెలిపారు.ఈ నిధులు మంజూరు చేసే విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కె. పవన్ కళ్యాణ్ వారికి అనకాపల్లి ఎంపీ సి యమ్ రమేష్ సహకారంతో జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర లకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా మరి జడ్పిటిసి మచ్చిరాజు రాయపురాజు పేట సర్పంచి రామునాయుడు, వేగి శ్రీను తదితరులు ఈ పరిధిలో రోడ్లు కు నిధులు మంజూరు అవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# దేశవ్యాప్తంగా ఈనెల12 తేదీన జరిగే సమ్మె జయప్రదం చేయండి

**సిఐటియు మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు పిలుపు**




అనకాపల్లి బ్యూరో ఇంచార్జ్ ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: కార్మికులను కట్టు బానిసలుగా చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాల నశించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో చీడికాడ మండల ఆటో యూనియన్ సదస్సు జరిగింది. ఈ సదస్సులో సిఐటియు ఆటో యూనియన్ నాయకులు కె దేముడు నాయుడు కొమనాపల్లి వెంకట్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులకు రక్షణగా ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొని వచ్చిందని ఇవి కార్మికులకు ఉరుతాడుగా భావించాలని అన్నారు. ఈ లేబర్ కోడ్స్ కి వ్యతిరేకంగా అన్ని రంగాల కార్మికుల్లోనూ విస్తృతంగా ప్రచారం చేసి ఈనెల 12వ తేదీన జరుగు జాతీయ సమ్మెలో కార్మికుల యావత్తు భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని మార్చి 12 గంటల పెంచటం, ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరుతో కార్మికులకు పర్మినెంట్ చేయకుండా వెట్టి చాకిరి చేయించటం, కనీస వేతనాలు అమలు చేయకపోవడం, పని హక్కుకు గ్యారెంటీ లేకుండా చేయటం సమ్మెహక్కును హరించటం వంటి ప్రమాదకరమైన విధానాలు ఈ లేబర్ కోర్సులో ఉన్నాయన్నారు. లేబర్ కోడ్స్ రద్దయ్య వరకు దేశవ్యాప్త ఉద్యమాలు చేయాల్సి ఉంటుందని అన్నారు. లేబర్ కోడ్స్ తో స్కివర్కర్లను పర్మినెంట్ చేయకపోవడం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం వంటివి జరుగుతాయని, ఆటో కార్మికులకు సమగ్ర చట్టం, మోటార్ ఆటో కార్మికులకు అభద్రతాభావం నెలకొంటుందని అన్నారు. ఈ లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు జరిగే పోరాటంలో ఈ ప్రాంతంలోని కార్మికుల యావత్తు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ ఈ కార్యక్రమంలోఆటో కార్మికులు పాల్గొన్నారు.

# ఉపాది హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను మోడీ ప్రభుత్వం మానుకోవాలి






అనకాపల్లి బ్యూరో ఇంచార్జ్ ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధీ హామీ పథకాన్ని లో మహాత్మని పేరు తొలగించి విబి రామ్ జి పథకంగా పేరు మార్చడంతో పాటు ఇప్పటి వరకు కేంద్రం ఇస్తున్న 90 శాతం నిధులను 60 శాతాన్నికి తగ్గిచటం, రాష్ట్రాల వాటా 10 శాతం నుండి 40 శాతానికి పెంచటం, బడ్జెట్లో నిధులు కోత పెట్టడం ద్వారా ఉపాధి హామీ పథకాన్ని నీరుగారిచే చర్యలకు మోడీ ప్రభుత్వం పూనుకున్నదని సిపిఎం పార్టీ ఈరోజు చోడవరం మండల కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి తాసిల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులకు వి వి శ్రీనివాసరావు, మండల నాయకులు ఎస్వీ నాయుడు, నాగిరెడ్డి సత్యనారాయణ, బి దేవుళ్ళు , శరగడం అప్పలనాయుడు, రాము తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్ - వాష్ అండ్ గో' కార్యక్రమం



కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు కర్నూలు పోలీసులు వాహనాల డ్రైవర్లకు "స్టాప్ – వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవర్ల లైసెన్సుల వంటి భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తున్నారు. జిల్లా లో ఆదోని, పత్తికోండ, ఎమ్మిగనూరు, కర్నూలు సబ్ డివిజన్ లలోని నేషనల్ హైవేల లో లారీలు, ప్రవేట్ ట్రావెలింగ్ బస్సులు, ఆర్టీసి బస్సులు , కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ బొలేరో వాహనాలను పోలీసులు ఆపి ఆ డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిస్తున్నారు. వాహనాలను అతి వేగంతో నడపకూడదని, రాంగ్ రూట్ లో వెళ్ళకూడదని, పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోకూడదనిన పోలీసు అధికారులు ఆయా వాహనాల డ్రైవర్లకు తెలియజేస్తున్నారు.

# లక్ష్మీపురం గ్రామంలో ఆలయాల్లో దొంగతనం

**పోలీసులకు ఫిర్యాదు**



అనకాపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామంలోని ఆంజనేయస్వామి, సాయిబాబా దేవాలయాల్లో హుండీలను పగలగొట్టి, దేవుని సొమ్మును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఆంజనేయ స్వామి గుడిలో ?30,000 హుండీ చోరీ జరిగిందని, తాజాగా బుధవారం రాత్రి సాయిబాబా గుడిలోనూ దొంగతనం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఎంత సొమ్ము పోయిందనే దానిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనలపై చోడవరం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. గత కొంతకాలంగా రాత్రివేళల్లో కల్లాల్లో కోళ్ల దొంగతనాలు కూడా జరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

Yuvatharam News యువతరం న్యూస్ The Voice of youth

శుక్రవారం-06-02-2026

# రెండు తెలుగు రాష్ట్రాల సదస్సులో పీడియాట్రిక్ సర్జరీ పీజీ డా. ప్రియాంక కు లాంగ్ పేపర్ ప్రజెంటేషన్ లో ఫస్ట్ ర్యాంక్

**అభినందనలు తెలిపిన అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ**



కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: రెండు తెలుగు రాష్ట్రాల పీడియాట్రిక్ సర్జరీ వైద్యుల సదస్సులో కర్నూల్ మెడికల్ కాలేజీ పీడియాట్రిక్ సర్జరీ విభాగానికి చెందిన డాక్టర్ ప్రియాంకకు లాంగ్ పేపర్ ప్రజెంటేషన్లో మొదటి స్థానం సాధించడం పట్ల ఎడిఎంఈ ఉ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ పీడియాట్రిక్ సర్జరీ విభాగాన్ని ర్యాంకు సాధించిన డాక్టర్ ప్రియాంకను అభినందించడం జరిగింది.రెండు రాష్ట్రాల పిడిఎఫ్ సర్జరీ వైద్యుల సదస్సు ఇపీస్కాన్(ఇఅప్సీన్)-2026 ఈ నెల 1వ తేదీన విశాఖపట్నంలో నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో కే.ఎం.సి. పీడియాట్రిక్ సర్జరీ పి.జి డాక్టర్ డాక్టర్ ప్రియాంక "థోరక్టమీ అండ్ డెకోరిటికేషన్ ఫర్ కాంప్లెక్స్ ఏపీమియా విత్ లంగ్ డామేజ్ ఇన్ చిల్డ్రన్" అన్న అంశంపై లాంగ్ పేపర్ ప్రజెంటేషన్ చేయగా తనకు మొదటి బహుమతి రావడం జరిగింది. ఈ సదస్సుకు రెండు రాష్ట్రాల నుంచి పీడియాట్రిక్ సర్జరీ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం ప్రిన్సిపాల్ ను కలిసిన వారిలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరి చరణ్. పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ శివకుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. గ్రేస్ మేరీ,డా. నరేష్, డా. మధు, డా. లోహిత్ రాజశేఖర్, పీజీలు డా. ప్రియాంక, డా.అఖిల్ ఇలాహి, డా. విజయ భార్గవి లు ఉన్నారు.

# 85 ఏళ్ల వయసులోనూ జాతీయ స్థాయిలో సత్తా చాటిన సంపతి మద్దిలేటి రెడ్డి కి ఘన సన్మానం



కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: కర్రలు చేతబట్టి కూర్చునే వయసులో పరుగులు తీస్తూ, పతకాలు సాధిస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న సంపతి మద్దిలేటి రెడ్డి ని కర్నూలులో ఘనంగా సన్మానించారు. 85 ఏళ్ల వయసులో వెటరన్స్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్లో పాల్గొని బంగారు పతకం సాధించి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన ఈ స్ఫూర్తిదాయక వ్యక్తికి ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం -- ఉమ్మడి కర్నూలు జిల్లా ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వయస్సు అడ్డుకాదు, సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమేనని సంపతి మద్దిలేటి రెడ్డి నిరూపించారని, నేటి యువత క్రీడలపై ఆసక్తి పెంచుకొని ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని, ఇలాంటి స్ఫూర్తిదాయక వ్యక్తులను సమాజం గుర్తించి గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు తూముకుంట ప్రతాప్ రెడ్డి, సిద్ధం రాజా రెడ్డి, ఇన్నెం రజనీకాంత్ రెడ్డి, ధారా హరినాథ్ రెడ్డి, గుంజపల్లి రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొని సంపతి మద్దిలేటి రెడ్డి కి శాలువాతో సన్మానం చేసి, అభినందనలు తెలిపారు. ఈ సన్మానం ద్వారా ఆయన స్ఫూర్తిదాయక ప్రయాణం మరెందరికో ప్రేరణగా నిలవాలని వారు ఆకాంక్షించారు. "ఆరోగ్యం -- క్రమశిక్షణ -- పట్టుదల ఉంటే వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమే" అనే సందేశాన్ని ఆయన జీవితం మనకు తెలియజేస్తోంది.

# రాయలసీమ ప్రజల సాగు, త్రాగునీటి సమస్యలు తీర్చటమే లక్ష్యంగా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఉద్యమ బాట

**వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి**





కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 5 యువతరం న్యూస్:నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త ధారా సుధీర్ మరియు సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో పోతిరెడ్డిపాడు గ్రామంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. రాయలసీమ ప్రాంతానికి అన్యాయం చేయడం అలవాటుగా మారిందని వైయస్సార్సీపి పార్టీ పెద్దలు తీవ్రంగా విమర్శించారు.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తయితే సీమ జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాలో కూడా తాగునీరు, సాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి , పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , మాజీ మంత్రివర్యులు బుగ్గల రాజేంద్రనాథ్ రెడ్డి , కాకాని గోవర్ధన్ రెడ్డి , మరియు నంద్యాల, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, కడప, అన్నమయ్య నెల్లూరు, ప్రకాశం, ఒంగోలు జిల్లాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు, మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్. సిఐ.కె. చంద్రాస్ చేతుల మీదుగా ప్రజా అంకితం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: కర్నూలు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్. సీఐ. కే.చంద్రాస్ చేతుల మీదుగా ప్రజా అంకితం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్రిక సమాజంలో ఒక శక్తివంతమైన సమాచార మాధ్యమంగా పనిచేస్తుందని, ప్రజలసమస్యలను, ఆశయాలను, అవసరాలను ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రిక కీలక పాత్ర పోషిస్తుందని, అలాగే ప్రభుత్వం తీసుకునే విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించి తెలియజేయడంలో కూడా పత్రిక వారధిగా నిలుస్తుంది.గ్రామస్థాయి సమస్యల నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి అంశాల వరకు ప్రజల గళాన్ని పత్రిక బలంగా వినిపిస్తుంది. నిర్లక్ష్యానికి గురైన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడంలో పత్రిక ప్రభావవంతమైన పాత్రను నిర్వహిస్తుంది.ఇదే విధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వెనుక ఉన్న ఉద్దేశ్యాన్ని,వాటి వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించడం ద్వారా అపోహలను తొలగిస్తుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ స్థంభంగా పత్రిక వ్యవహరిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా అంకితం ఎడిటర్ పెరుమాల.జయరాజు, బంగి నాగన్న.ఎండి రఫీ. కర్నూలు డిస్టిక్ వెల్ఫేర్ సెక్రటరీ మరియు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ షర్మిల రెడ్డి కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

**డిసిసి అధ్యక్షులు బి క్రాంతి నాయుడు**



కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి క్రాంతి నాయుడు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా కాంగ్రెస్ సమీక్ష సమావేశంలో క్రాంతి నాయుడు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి జాతిపిత మహాత్మా గాంధీ పేరును కనుమరుగు చేయాలని ఉద్దేశంతో నేటి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న జిమ్మిక్కులను ప్రజలు గ్రహించాలని, కనుక పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు, యువనేత శ్రీ రాహుల్ గాంధీ పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా ఈ నెల 17వ తేదీ కర్నూలుకు విచ్చేయుచున్న సందర్భంగా కర్నూలు జిల్లాలో పత్తికొండ, కోడుమూరు నియోజక వర్గాలలో యాత్ర జరుగుతుందని ఈ యాత్రకు కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు , ఉపాధి హామీ కూలీలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షులు క్రాంతి నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్సి బజారన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి మహేంద్ర నాయుడు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, రియాజుద్దీన్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా చైర్మన్ ఈ లాజరస్, ఐ ఎన్ టి యు సి సి టి అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు వశీ భాష, హలన్ కుమార్, రామాంజనేయులు, తిరుపాలు, దస్తగిరి, ప్రభాకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# అంతిమగడియలలో ప్రజల గొంతు తడిసేనా

**అందరూ గజ ఈతగాళ్ళే గజం కూడా ఈదలేదు**



బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 05 యువతరం న్యూస్: బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ నగర్ న్యూ ఎస్సీ కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని కాలనీ ప్రజలు అనేక పర్యాయాలు అధికారులకు విజ్ఞప్తి ఫలితంగా అధికారులు స్పందించి నెల రోజుల క్రితం మంచినీటి బోరును తవ్వారు. ఆ తర్వాత మూడు వారాలకి ప్రజల ఒత్తిడి మేరకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చారు. పైప్ లైన్ వేయడం మర్చిపోయారు. మొన్నటి వరకు శ్రీ కొండమీద వెంకట రమణ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు లోపల కాలనీకి మంచినీళ్లు ఇస్తామని ప్రజా ప్రతినిధులు చెప్పారు. విద్యుత్ అధికారులు విద్యుత్ కనెక్షన్ సైతం ఇవ్వడం బోరు నుండి ట్రైల్ రన్ చేశారు. బ్రహ్మోత్సవాలు అయిపోయి కూడా ఐదు రోజులైంది. కొత్త పైపులైను కోసం కాలనీలో బొటనవేలంత నెలను తవ్వింది లేదు. పైప్ లైన్ వేసింది లేదు. కాలనీ ప్రజలు నీటి సమస్య తీరింది లేదు. కారణం బోరు, మోటర్ బిల్లు బిల్లులు కాలేదనే పేరుతో గ్రామ ప్రథమ పౌరులు పనులు చేయలేదు. దీనివల్ల కాలనీ ప్రజలకు మంచినీటి సమస్య కొనసాగుతూనే ఉన్నది. మరో 54 రోజులలో ముగియవున్న ప్రతినిధి పదవీకాలం అంతిమగడియలలోకి వస్తోంది. ఈలోపల మంచినీరు అందేనా అని ఎదురు చూస్తున్నారు. ఇప్పటివరకు ఈ ఐదేళ్ళ కాలంలో ఇందిరాగాంధీ నగర్ న్యూ ఎస్సీ కాలనీలో కేవలం ఒక్క డ్రైనేజీ కాలువ మాత్రమే ఒక రోడ్డుకు ఒకవైపున వేశారు. 8 డ్రైనేజ్ కాలువలకు గాను వేసింది ఒక్కటి. కాలనీ మధ్యలో ఉన్న ప్రాథమిక పాఠశాల ముత్యాలమ్మ గుడి దగ్గర సిమెంట్ సిస్టం ట్యాంక్ నిర్మాణం చేస్తామని పునాది వరకే మిగిలింది. దాబాల్లో మీల్స్ టేబుల్ లాగా దిష్టి బొమ్మలాగ ఉంది. సిమెంటు ట్యాంకు రాలేదు నీళ్లు ఇవ్వలేదు. ఈ ఐదేళ్ల కాలంలో ఇందిరా గాంధీ నగర్ న్యూ ఎస్సీ కాలనీ పంచాయితీ నిధులతో చేసిన అభివృద్ధి కేవలం ఒక డ్రైనేజీ కాలువ, కొత్తగా చివరి గడియలలో మంచినీటి కోసం వేసిన బోరు మోటారు తప్ప చేసింది ఏమీ లేదు. ఇటీవల పంచాయతీ బిల్లుల కోసం పైనుండి అనుమతి తీసుకోవాలనే కొత్త షరతులతో ఇందిరాగాంధీ నగర్ న్యూ ఎస్సీ కాలనీ మంచినీటి సమస్య కు ముడి పెడుతున్నారని చెప్పడం సమంజసం కాదు. అంతా గజ ఈతగాళ్లే గజం కూడా ఈద లేదన్నట్టు గ్రామం వార్డు మెంబర్, గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి, మండల ఈ ఓ ఆర్ డి, మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి, నియోజకవర్గ ఎమ్మెల్యే అందరూ ఒకే సామాజిక తరగతికి చెందినవారు అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు. కానీ న్యూ ఎస్సీ కాలనీ లో మంచినీటి సమస్య, డ్రైనేజీ కాలువల సమస్య, కల్వర్తుల సమస్య పరిష్కారం కాలేదు. కాలనీలో లో వోల్టేజ్ పరిష్కారం చేయాలని అదనపు ట్రాన్స్ఫార్మర్ కోసం పండగపూట భిక్షాటన చేస్తామంటే ఆగమేఘాలమీద మోటారికి విద్యుత్ కనెక్షన్ ఇచ్చారు. ట్రాన్స్ఫార్మర్ మరిచారు. ఈ రకంగా చూస్తే అంతిమ గడియలలోనైనా ఇందిరా గాంధీ నగర్ న్యూ ఎస్సీ కాలనీకి కొత్త బోరు పైప్ లైన్ పనులు ప్రారంభమై మంచినీటి సమస్య తీరదనే అనుమానం ప్రజలలో ఉన్నది. తక్షణం మంచినీటి సమస్య పరిష్కారం చేయాలి ట్రాన్స్ఫార్మర్ సమస్యలు పరిష్కారం చేయాలి, బిల్లుల చెల్లింపు కోసం అదృశ్య శక్తులను అడగాలని చెప్పడం ఏమిటో, దాని వెనుక మర్మం ఏమిటో అటు అధికారులు చెప్పారు, చెప్పిన ప్రజా ప్రతినిధులు ఎవరో చెప్పితే రాబోవు కాలంలో కాలనీ ప్రజలు వారి పట్ల ఎలా వ్యవహించాలో ఆలోచించుకుంటారు. బిల్లులు కాలేదని పేరుతో పైప్లైన్ పనులు ఆపడం సరైనది కాదని కాలనీ ప్రజలు అనుకొంటున్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ అధికారుల తనిఖీ

**భద్రతా ప్రమాణాలపై కీలక సూచనలు**





కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 5 యువత న్యూస్: కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో రోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఫైర్ సేఫ్టీ అధికారులు గురువారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులు, అత్యవసర విభాగం (క్యాసువాలిటీ), మరియు ఆపరేషన్ థియేటర్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.

**ఫైర్ సేఫ్టీ అధికారుల సూచనలు :**

ఆసుపత్రిలో ఉన్న అగ్నిమాపక పరికరాలు (ఫైర్ ఎక్సటింగుషర్స్) పనితీరును తనిఖీ చేసి, గడువు ముగిసిన వాటిని వెంటనే రీఫిల్ చేయించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులు, సిబ్బంది బయటకు వెళ్లేందుకు వీలుగా ఎగ్జిట్ పాయింట్ల వద్ద ఎటువంటి అడ్డంకులు లేకుండా చూడాలని ఆదేశించారు. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ప్రాథమికంగా ఎలా స్పందించాలో ఆసుపత్రి సిబ్బందికి, సెక్యూరిటీ గార్డులకు కనీస అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి.ఎం.ఈ మరియు ఆసుపత్రి సూపరెండెంట్ డా.కె. వెంకటేశ్వర్లు, ఫైర్ సేఫ్టీ అధికారులు, ఆర్.ఎఫ్.ఓ. ఎం. భూపాల్ రెడ్డి, డి.ఎఫ్.ఓ. ఎన్. అవినాష్ జయసింహ ఏ.డి.ఎఫ్.ఓ వై. చిన్న బజారు మరియు హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డా. ఎం వి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# అగాపే ఆశ్రమంలో అన్నదానం



యాడికి ఫిబ్రవరి 05 యువతరం న్యూస్: యాడికి మండలము కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో నంద్యాల జిల్లా, అబ్దుల్లాపురం గ్రామ వాస్తవ్యులు వీరాపురం సునీల్, భార్య కీర్తన, కూతురు తనూష, కొడుకు చర్విక్ వీరి కుటుంబము అన్నదానం ఏర్పాటు చేశారు. గతంలో కూతురు పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం చేశారు. మరి ఇప్పుడు ఏ సందర్భం లేకపోయినా వృద్ధులకు, పెద్దలకు పెట్టడం ద్వారా మా కుటుంబానికి ఆశీర్వాదమని, దేవుని దీవెనలు సమృద్ధిగా మాకు ఉంటాయని నమ్మకంతో, అగాపే ఆశ్రమంలో భోజనాలు ఏర్పాటు చేయించారు. ఆశ్రమం ఫౌండర్ బత్తల ప్రసాద్ గారు అలాగే ఆశ్రమంలోని వారు ఈ విధంగా భోజనం పెట్టినందుకు సంతోషించి వారి కుటుంబాన్ని దీవించి అభినందించారు. అలాగే సునీల్ తల్లి కళావతి, తమ్ముడు సీమోన్ వారికి కూడా కృతజ్ఞతలు తెలిపారు.

# ఈనెల 12న ఆశ వర్కర్ల దేశవ్యాప్త సమ్మె



కోడుమూరు ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: కోడుమూరు సిఐటియు మండల అధ్యక్షులు జిపి వీరన్న, ఆశా వర్కర్ల సంఘం కార్యదర్శి సుబేదా మరియు ఆశా వర్కర్లు అందరూ కలిసి మెడికల్ ఆఫీసర్ కృష్ణమోహన్ వారికి ఈనెల 12వ తారీకున జరిగే సమ్మెకు సంబంధించి సమ్మె నోటీస్ గురువారం నాడు ఇవ్వడమైనది .ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 29 కార్మికచట్టాలను మార్పు చేస్తూ కొత్తగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆశ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆశ వర్కర్లను గుర్తించాలి. అన్ని రకాల సెలవులు చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలానే డిమాండ్స్ సాధనకై కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి. సరోజ. మద్దమ్మ. రేణుక. సరస్వతి. పద్మ. లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

# కుష్ఠు వ్యాధిపై అవగాహన



పామిడి ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: మండలంలోని ప్రజలకు కుష్ఠు వ్యాధిపై అవగాహన ఎంతో అవసరమని ఏఎన్ఎం కృష్ణ కుమారి పేర్కొన్నారు. పట్టణంలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్లో గురువారం విద్యార్థులకు కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కుష్ఠు వ్యాధిని ముందుగానే గుర్తిస్తే చికిత్స ద్వారా నివారించవచ్చునన్నారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, మందమైన మెరిసే జిడ్డుగల చర్మం, చెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బొడిపెలు, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూతపడకపోవడం, ముక్కు దిబ్బడ, ముక్కులో నుంచి రక్తం కారడం, కాళ్లు, చేతులు తిమ్మిర్లు కలిగి ఉండుట, పాదాల వాపు, అరచేతులు, అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం, చల్లని, వేడి వస్తువులను గుర్తించలేకపోవడం, చేతి వేళ్లు, కాలి వేళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం వంటివి లక్షణాలన్నారు. ఈ లక్షణాలు ఉంటే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్ర దించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ప్రధానోపాధ్యాయుడు యుగేంద్రరెడ్డి, అంగన్వాడీ టీచర్ జయంతి, ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



అమడగూరు ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: ఓబల దేవర చెరువు మండల కేంద్రంలోని సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని లేబర్ కోడ్స్ బుక్స్ విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12 వ తేదీన కేంద్ర కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల నాయకులు వి. వి.రమణ కుల్లాయప్ప ఆధ్వర్యంలో లేబర్ కోడ్స్ బుక్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్లు గా తెచ్చిందన్నారు. ఈ కోడ్స్ వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు కోల్పోతారన్నారు. స్వతంత్రానికి మునుపు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరించడం చాలా అన్యాయం అన్నారు. ఈ ప్రమాదకర కోడ్స్ కు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నాగరాజు, శంకర, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల ప్రణాళికలో భాగంగా బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం






కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: బాల్య వివాహముక్త్ భారత్ 100 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం స్థానిక బి తాండ్రపాడు గ్రామ సచివాలయం పరిధిలో బాల్య వివాహలపై అవగాహన కార్యక్రమమును నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా బాలల పరిరక్షణ విభాగం లీగల్ కం ప్రొహిబిషన్ అధికారి శ్రీలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము బాలవివాహ రహిత భారతదేశం కోసం ఈ కార్యక్రమము తీసుకురావడం జరిగింది. ముఖ్యంగా చిన్న వయసులో జరిగే బాల్య వివాహాలను అరికట్టడానికి ఈ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా బాలవివాహాలు జరుగుతున్నాయని అనే సమాచారం ముందుగానే తెలియపరిస్తే వెంటనే ఆ గ్రామానికి మరియు ఆ ప్రాంతానికి వెళ్లి తల్లిదండ్రులను కలిసి బాల్య వివాహాల వలన వచ్చే అనార్థాల గురించి మరియు బాలికలు ఏ విధంగా తమ బాల్యాన్ని తమ బంగారు భవిష్యత్తును ఏ విధంగా నష్టపోతున్నారని తెలియపరచి వాళ్ళకి కన్సి న్స్ చేసి నిలుపుదల చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. అమ్మాయిలకి 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరాలు పూర్తయిన తర్వాతనే వివాహాలు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా తెలిపారు. ఒకవేళ చిన్న వయసు వివాహాలు చేస్తే వారిపై బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం ప్రకారము చర్య తీసుకోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు మరియు సచివాలయ సిబ్బంది మహిళా పోలీసు పాల్గొనడం జరిగినది.

## రాష్ట్రస్థాయి కరాటేలో సత్తా చాటిన నల్లమల్ల విద్యార్థులు

### కరాటే మాస్టర్ ముఖేష్ కు గ్రామస్తుల ప్రశంసలు



నాగర్ కర్నూల్ ప్రతినిధి జనవరి 5 యువతరం న్యూస్: 11 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్ -2026 పోటీల్లో నాగర్ కర్నూల్ జిల్లా లింగాలకు చెందిన ముఖేష్ మార్షల్ ఆర్ట్స్ కరాటే అకాడమీలో ముఖేష్ మాస్టర్ చే శిక్షణ పొందుతున్న విద్యార్తలు అత్యుత్తమ ప్రతిభ మూడు కాంస్య పథకాలను సాధించి సత్తా చాటడం పట్ల పలువురు గురువారం హర్షం వ్యక్తం చేశారు. 4 వ తేదీన తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం హైదరాబాదులో జరిగిన 11 వ తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్ 2026 పోటీల్లో లింగాలలో ముఖేష్ మాస్టర్ చే శిక్షణ పొందుతున్న విద్యార్థులు 35 కెజి ల స్పెయిరింగ్ విభాగంలో లింగాల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న అంకిత అదేవిధంగా అచ్చంపేట సమీపంలోని లింగోటం ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న సంజన ప్రావీణ్యం కనబడుతూ మూడవ స్థానాలు పొంది కాంస్య పతాకాలను కైవసం చేసుకున్నారు. 32 కెజి ల స్పెయిరింగ్ విభాగంలో లింగాల సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల కళాశాలలో ఐదవ తరగతి చదువుతున్న దిలీప్ తన నైపుణ్యంను ప్రదర్శిస్తూ మూడవ స్థానంతో కాంస్యం పతకాన్ని సాధించి సత్తా చాటినట్లు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు నరేష్, ముఖేష్ కరాటే అకాడమీ లింగాల బ్రాంచ్ కోచ్ ముఖేష్ మాస్టర్ తెలిపారు. కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నరేష్ తదితరులు విజేతలకు పథకాలను, గుర్తింపు ధృవపత్రాలను అందజేసి ప్రశంసించారు. విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి ఆత్మ రక్షణ క్రీడగా ప్రసిద్ధి చెందిన కరాటే లో శిక్షణ ఇస్తూ మెలుకువలు నేర్పిస్తున్న బ్లాక్ బెల్ట్ మాస్టర్ ముఖేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో బహుమతులు సాధించి ఈ ప్రాంతానికి గర్వకారంగా నిలిచిన విద్యార్థులను పలువురు అభినందించారు. విద్యతో పాటు కరాటే రంగంలోను రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య, ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్, ఎంఈఓ బషీర్ అహ్మద్, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ కుమార్,బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం మంగమ్మ తదితరులు ప్రశంషించారు.

## టీడీపీ బలోపేతానికి మరో అడుగు

### కర్నూల్ లో ఘనంగా జిల్లా అధ్యక్షురాలు,జిల్లా ఉపాధ్యక్షులు ,జిల్లా అధికార ప్రతినిధి ,ప్రధాన కార్యదర్శి,ప్రమాణ స్వీకార మహోత్సవం







కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: టీడీపీ బలోపేతానికి మరో అడుగు కర్నూల్ లో ఘనంగా జిల్లా అధ్యక్షురాలు,జిల్లా ఉపాధ్యక్షులు ,జిల్లా అధికార ప్రతినిధి ,ప్రధాన కార్యదర్శి,ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమానికి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ ,పార్లమెంట్ ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య ,నరవ శశి రేఖ పార్లమెంట్ అధికార ప్రతినిధి, కురువ పద్మావతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, బి.అంజినయ్య పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఖలందర్ బాషా పార్లమెంట్ కార్యదర్శి ప్రమాణ స్వీకార మహోత్సవంలో మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కర్నూల్ ఎం ఆర్ సి కన్వెన్షన్ జరిగిన ఈ సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతం, క్రమశిక్షణతో కూడిన నాయకత్వం, ప్రజాసేవే లక్ష్యంగా టీడీపీ ముందుకు సాగుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జిల్లా క్యాడర్లుగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీకి మరింత బలాన్ని చేకూర్చేలా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్నిజ విజయవంతం చేశారు.

## అల్లవరం మండలం గోడి గురుకుల పాఠశాలకు విశ్రాంత ఉపాధ్యాయులు కత్తుల ఆనందరావు ఇన్వెస్టర్, బ్యాటరీ బహూకరణ



అమలాపురం ప్రతినిధి ఫిబ్రవరి 5 యువతరం న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అల్లవరం మండలం లోని గోడి గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, విజయానంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, సేవా శిఖరం కత్తుల ఆనందరావు , ఆయన కుమారుడు అమలాపురం అశ్విని పిల్లల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శశికిరణ్, డాక్టర్ శశికిరణ్ సతీమణి డాక్టర్ అనూష సౌజన్యంతో 30 రూపాయలు విలువ చేసే బ్యాటరీ లు ఇన్వెర్టర్ను పాఠశాల ప్రిన్సిపల్ నక్కా శ్రీనివాస్ కు అందజేశారు.. గ్రామ సర్పంచ్ తోట శ్రీదేవి మాట్లాడుతూ అనేక విద్యాసంస్థలకు పాఠశాలలకు విద్యా వ్యాప్తికి విద్యార్థుల లో విద్య పట్ల ఆసక్తిని కలిగించడం లో, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తూ వారిని విద్యావంతులు చేస్తూవిద్యార్థుల అభివృద్ధికి , వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుతూ ఉపాధ్యాయుడిగా రిటైర్ అయినా నిరంతరం తన సొంత డబ్బు లక్షలాది రూపాయలుఅనేక సేవా కార్యక్రమాలకు ధానంగా ఖర్చు పెడుతున్న సేవా నిరతుడు కత్తుల ఆనందరావు చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ నక్కా శ్రీనివాస్ ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ఆనందరావు, మరియు వారి కుటుంబ సభ్యులు చేస్తున్న సేవలు మరవలేనివని వారిసేవా కార్యక్రమాలుఎందరికో సూక్తిదాయకం కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందరావుకు, వారి కుటుంబ సభ్యులైన డాక్టర్ శశికిరణ్ ఆయన సతీమణి డాక్టర్ అనూష లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# సరైన సమయమిదే రాజీనామా చేయండి!



తెలంగాణలో గత ఏడాదిగా ప్రజల్లో, పత్రికల్లో, ప్రసార మాధ్యమాల్లో, న్యాయస్థానాల్లో నలుగుతున్న 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు వివాదం ఇంకా సాగదీయకుండా గౌరవప్రదంగా ముగించాలంటే ఆ పది మంది ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేయాలి. వెంటనే స్పీకర్ వాటిని ఆమోదించాలి. లేదా వారి సభ్యత్వాలను ఫిరాయింపు చట్టం కింద రద్దు చేయాలి. భారతదేశ చట్టసభల్లో ఫిరాయింపుల చరిత్రలో అత్యున్నత న్యాయస్థానం ఒక అసెంబ్లీ స్పీకర్ కాలాతీత నిర్ణయాధికారంపై ఇంతగా పదే పదే అసహనం వ్యక్తం చేయడం ఇదే తొలిసారి. రేవంత్ రెడ్డి పరిపాలన పట్ల పెల్లుబుకుతున్న ప్రజా వ్యతిరేకత నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు రాజీనామాలు చేసి ప్రజల ముందుకు వచ్చి ఉప ఎన్నికల్లో గెలిచే సాహసం చేయలేని దీనస్థితి దాపురించింది. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వారిని మరింత నిరాశకు గురిచేశాయి. మరోవైపు నెత్తిపై అనర్హత కత్తి వేలాడుతూనే ఉన్నది. వారి పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యి. భవిష్యత్తు అగమ్య గోచరమైన నేపథ్యంలో కొందరు తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుకోవడానికి రాయబారాలు నడుపుతున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి తగిన సమయం అంటే ఎంతకాలం? దానికో పరిమితి, పద్ధతి లేదా? అని సర్వోన్నత న్యాయస్థానం పలుమార్లు ప్రశ్నిస్తున్నా బాధ్యులైన అసెంబ్లీ అధికారులు, వారి తరపున వాదిస్తున్న దిగ్గజ న్యాయవాదులు రకరకాల సాంకేతిక అభ్యంతరాలను ముందుకుతెచ్చి కాలయాపన చేయడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. శిరస్సు వంచి దేశం నమస్కరించవలసిన అత్యున్నత న్యాయస్థానంతో దోబూచులాడుతున్న వారి జిత్తులమారితనం అవగతమవుతున్నది. ఈ కేసు ద్వారా అత్యున్నత న్యాయస్థానం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి, సత్సంప్రదాయాన్ని నెలకొల్పే దిశగా ఒక చారిత్రాత్మకమైన తీర్పునిస్తుందన్న ఆశాభావం ప్రజల్లో ప్రజాస్వామికవాదుల్లో వ్యక్తమవుతున్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులుగా పోటీచేసి పార్టీ కార్యకర్తల కష్టంతో ప్రజల ఆమోదంతో గెలిచి వేలికంటించిన నల్ల సిరాచుక్క ఆరకముందే పోచారం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీహరి, దానం నాగేందర్, ఎం.సంజయ్‌కుమార్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, టి.ప్రకాశ్ గౌడ్, బండ్ల కృష్ణ మోహనరెడ్డి, తెల్లం వెంకట్రావు, కాలె యాదయ్య అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడం, కండువాలు కప్పుకోవడం ప్రజలంతా చూశారు. స్పీకర్‌కు బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది. ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. విచారణ వేగం పుంజుకొన్న తరుణంలో న్యాయస్థానం కళ్లు కప్పడం కోసం నేనింకా బీఆర్ఎస్ అని ఒకరు, కప్పింది కాంగ్రెస్ కండువా కాదు దేవాలయ శేష వస్త్రమని మరొకరు, అనుమతి లేకుండానే తన ఫొటోలు కాంగ్రెస్ ఫ్లెక్సీలలో ముద్రిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినదొకరు, ఎక్కడ వీడియోలో దొరికిపోతామోనన్న భయంతో గాంధీభవన్ సీఎల్పీ సమావేశాలకు దూరంగా ఉండేది ఒకరు, ఏకంగా కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి కూడా అంతా ఉత్తిదే అంటున్నది ఇంకొకరు. ప్రభుత్వ సలహాదారునైనా పార్టీ మారలేదని వేరొకరు ఇలా ఒకటా, రెండా? ఫిరాయింపు ఎమ్మెల్యేలు వేయని పిల్లి మొగ్గలు లేవు. గతంలో ఎన్నో పార్టీ ఫిరాయింపులు జరిగాయి. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు వెళ్లినా కండువాలు కప్పుకోలేదు. పదవులు తీసుకోలేదు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చట్ట ప్రకారమే టీడీపీ, కాంగ్రెస్ శాసనసభాపక్షాలు బీఆర్ఎస్‌లో విలీనమయ్యాయి. కానీ, ఇంత నిస్సిగ్గుగా ఫిరాయింపు నాటకాలకు తెర తీసిన సందర్భం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 39 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో 26 మంది కాంగ్రెస్‌లో చేరి ఉంటే అది ఫిరాయింపు అయ్యేది కాదు. చట్ట ప్రకారం బీఆర్ఎస్ సభ్యులు కాంగ్రెస్‌లో విలీనమైనట్టుగా భావించేవారు. వివాదానికి ఆస్కారం ఉండేది కాదు. గేట్లు తెరిస్తే అది సాధ్యమేనని కాంగ్రెస్ కాకి లెక్కలు వేసుకున్నది. కానీ అతి కష్టం మీద చేరింది పదిమంది. ఫలితంగా కాంగ్రెస్ పార్టీ బోనులో నిలబడింది. ‘బీఆర్ఎస్ పనైపోయింది. మిగిలింది మేమే’ అని జబ్బలు చరుచుకుంటున్న కాంగ్రెస్, ప్రకటించిన పథకాలన్నీ తమ రాష్ట్రంలో అమలుపరుస్తున్నామంటూ పక్క రాష్ట్రాలలో ప్రవచనాలు వల్లిస్తున్న కాంగ్రెస్ పది మందితో రాజీనామా చేయించి ఎన్నికలకు పోయి ప్రజల తీర్పు కోరవచ్చు కదా? గెలిచి చూపించి ప్రభుత్వం పట్ల ప్రజామోదానికి అదే నిదర్శనమని ఢంకా బజాయించుకోవచ్చు కదా. ఒకవేళ పదిమందీ ఓడిపోయినా ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందేమీ లేదు. న్యాయస్థానం ముందు తలవంచే పరిస్థితి రాదు. భయమెందుకు? ప్రధానిగా రాజీవ్‌గాంధీ తెచ్చిన పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టానికి ఈ 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు అనుగుణంగానే ఉన్నదని ఆ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ప్రకటించగలరా? ఐదేండ్ల కిందట చట్టబద్ధంగానే బీఆర్ఎస్‌లో చేరిన 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు తాకనీయనని భీషణ ప్రతిజ్ఞ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు చట్ట విరుద్ధంగా కాంగ్రెస్‌లో చేరిన ఈ 10 మందికి స్వాగత ద్వారాలు ఎలా తెరిచినట్టు? ఫిరాయింపులు మరింత విచ్చలవిడిగా జడలు విప్పకుండా కళ్లెం వేసే శక్తి ఒక న్యాయస్థానాలకే ఉన్నది. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఓడిపోయిన అభ్యర్థి న్యాయస్థానాలను ఆశ్రయిస్తే అవును నిజమే అనే లోపు గెలిచిన అభ్యర్థి పదవీకాలం పూర్తయిన సందర్భాలున్నాయి. అలాగే స్పీకర్ కాలయాపన వల్ల ఫిరాయింపుదారులు పబ్బం గడుపుకొంటున్న సందర్భాలు చూస్తూ ఉన్నాం. స్పీకర్‌కు ఉన్న నిరపేక్షమైన విచక్షణాధికారాలపై మరింత చర్చ జరగాలి. స్పీకర్ నిర్ణయానికి తగిన సమయం కాదు, నిర్ణీత సమయం ఉండాలి. ఈ ద్రవిడ ప్రాణాయామాలు, డొంక తిరుగుడు వ్యవహారాలు వద్దనుకుంటే చట్టసభల సభ్యుడు ఫిరాయించిన రోజే సభ్యత్వం రద్దు కావాలి. అందుకు కేంద్రం చొరవ చూపాలి. ముక్తాయింపు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ టికెట్ ఆశించిన పొన్నాల లక్ష్మయ్యను ఉద్దేశించి నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చాలా పరుషంగా మాట్లాడారు. ‘ముసలితనానికి ఇదేం పో యేకాలం. పార్టీ నీకేం తక్కువ చేసింది. సిగ్గుండాలి’ అంటూ తిట్టిపోశారు. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన వయోధిక నాయకత్రయాన్ని అట్లాగే తిట్టిపోసి వెనక్కి పంపిస్తే రేవంత్ రెడ్డికి ఎంతో గౌరవం దక్కేది కదా.

# తెలంగాణ గెలువాలె.. మనం నిలువాలె



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఇటీవల జరిగిన భేటీ ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ భేటీ సందర్భంగా ఉక్రెయిన్‌ను లొంగదీసుకుని బేషరతుగా యుద్ధ విరమణకు జెలెన్‌స్కీని ట్రంప్‌తో పాటు అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ ఒప్పించాలనుకున్నారు. కానీ, శాంతి చర్చలు అంటే యుద్ధం ఆపడం మాత్రమే కాదని జెలెన్‌స్కీ ఈ సందర్భంగా వారికి స్పష్టం చేశారు. యుద్ధం ఆపడం అంటే తమ హక్కులను కాపాడటమని, తమకు న్యాయం చేయడమని, తమ దేశ ప్రజలు సంతోషంగా ఉండటమని, అలాంటి శాంతిని తాము కోరుకుంటున్నామని ఆయన చెప్పారు. అంతేకాదు, ఆత్మగౌరవాన్ని చంపుకొని శాంతి చర్చలు జరపలేమని తెగేసి చెప్పారు. జెలెన్‌స్కీ మాటలు విన్న నాకు నాడు తెలంగాణ జరిపిన ఆత్మగౌరవ పోరు స్ఫురణకు వచ్చింది. తెలంగాణ అస్తిత్వంతో పాటు, జాతి ఆత్మగౌరవం కాపాడుకునేందుకు కేసీఆర్ చేసిన ఉద్యమం యాదికి వచ్చింది. అనేక సందర్భాలలో తెలంగాణ ఉద్యమం విడనాడాలని ఆనాటి ఆంధ్ర పాలక వర్గా లు, జెలెన్‌స్కీని అమెరికా అధ్యక్షుడు ట్రం ప్ తదితరులు బెదిరించినట్టుగా.. కేసీఆర్ పైనా అనేక ఒత్తిళ్లు, బెదిరింపులకు, వెన్నుపోట్లకు పాల్పడినప్పటికీ, అదరక బెదరక మొక్కవోని ధైర్యంతో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి వారందరినీ రాష్ట్రసాధనకై ఏకం చేసి మడమ తిప్పని ప్రజాస్వామిక యుద్ధం చేసి, ఢిల్లీ పాలక వర్గాల మెడలు వంచి తెలంగాణ సాధించిన ఆత్మ గౌరవ పోరాట యోధుడు కేసీఆర్. అయి తే, తెలంగాణ సాధనతోనే తన లక్ష్యం పూర్తయిందని అక్కడితో కేసీఆర్ ఆగిపోలేదు. సాధించిన తెలంగాణను అగ్రపథాన నిలబెట్టాలని సంకల్పించారు. అనుకున్నట్టే నిలబెట్టారు కూడా. తెలంగాణ వాళ్లకు పాలన చేతకాదని ఎవరైతే అవమానించా రో, వారి ముందే తెలంగాణను సగర్వంగా నిలబెట్టారు. ఈ గడ్డ మీద ప్రేమ ఉన్నప్పుడే ఇవన్నీ సాధ్యమవుతాయి. ఇటీవల తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ అధినేత కేసీఆర్.. ఏప్రిల్ చివర్లో జరగనున్న పార్టీ రజతోత్సవాలకు సంబంధించి నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారం తాత్కాలికమైనదని, తెలంగాణ ప్రగతి, రాష్ట్ర ప్రజల అభ్యున్నతి శాశ్వతమని.. అదే బీఆర్ఎస్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆ లక్ష్యాన్ని సాధించడం కోసం మనం అధికారంలో ఉండాలే గాని, పదవుల కోసం, అధికారాన్ని అనుభవించడం కోసం కాదని ఉద్బోధించారు. ముఖ్యంగా తెలంగాణను గెలిపించడం కోసం, తెలంగాణ ప్రజలను విజయతీరాలకు చేర్చడం కోసమే అధికారంలో ఉండాలని ఘంటాపథంగా తేల్చిచెప్పారు. తెలంగాణ ఆషామాషీగా ఏర్పడలేదు. తెలంగాణ ఏర్పాటు వెనుక బలమైన ప్రజా పోరాటం, విద్యార్థి ఉద్యమం, అమరవీరుల త్యాగాలు, ఆత్మ బలిదానాలు, వీటన్నింటి కంటే ముఖ్యంగా అందర్నీ ఏకతాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసేలా చేసిన కేసీఆర్ కృషి ఉన్నది. నాడు ఆయన మొండిగా నిలబడకపోయి ఉంటే ఇప్పటికీ తెలంగాణ కల సాకారం అయ్యేది కాదు. అనేక కష్టనష్టాలకోర్చిన తర్వాత స్వరాష్ట్రం ఏర్పడింది. అందుకే పోట్లాడి సాధించుకున్న తెలంగాణను పట్టుదలతో కేసీఆర్ 10 ఏండ్ల పాటు అభివృద్ధి పథంలో నడిపించారు. తెలంగాణ సిద్ధించక ముందే స్వరాష్ట్రంలో సాధించాల్సిన ప్రగతి గురించి కేసీఆర్ మార్గదర్శకాలు రూపొందించారు. 2012లోనే కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు గురించి ప్రస్తావించడమే అందుకు తార్కాణం. గురుకుల విద్యాలయాల విధివిధానాలకు సంబంధించి అప్పట్లో కేసీఆర్ చెప్పిన విషయాలు, ఆయన మదిలోని ఆలోచనలను నేనే స్వయంగా వందల పేజీల వరకు గ్రంథస్తం చేశాను. తెలంగాణ వస్తే పారిశ్రామిక విధానం ఎలా ఉంటుందనే విషయంపై 2011లోనే ఇండియా సీఈవో ఫోరం వాళ్లకు కేసీఆర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణ వస్తే పారిశ్రామికంగా ఏ విధంగా ఎదుగుతుందనే విషయమై దేశంలోనే టాప్ కంపెనీల సీఈవోలకు సమగ్రంగా వివరించారు. తద్వారా తెలంగాణ ఏర్పడితే పరిశ్రమలు రావనే అనుమానాలను పటాపంచలు చేశారు. నాడు చెప్పినట్టే అధికారంలోకి వచ్చాక తెలంగాణను అభివృద్ధి చేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన పథకాల వెనుక ఒక లోతైన ఆలోచన, ఆర్ద్రత, ఒక అధ్యయనం, ఒక విజన్ ఉంటాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి, ధూంధాం, బతుకమ్మ, నమస్తే తెలంగాణ, టీ న్యూస్ లాంటి ఐదు పాశుపతాస్త్రాలను కేసీఆర్ తయారు చేసుకున్నారు. నాడు భారత స్వాతంత్ర్యోద్యమంలో చరఖా, ఖాదీని గాంధీజీ ఆయుధాలుగా చేసుకున్నట్టే.. వీటిని కేసీఆర్ ఆయుధాలుగా మలుచుకున్నారు. బతుకమ్మ పండుగను ఉద్యమ పండుగగా, మన అస్తిత్వ చిహ్నంగా మార్చేశారు. తెలంగాణ తల్లిని రూపుదిద్ది పల్లె పల్లెన ప్రతిష్ఠించి ప్రతి ఒక్కరిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. ఊరూరా ధూంధాం కార్యక్రమాలు ఏర్పా టు చేసి ప్రజల గుండెల్లో తెలంగాణ ఆకాంక్షను రగిలింపజేశారు. నమస్తే తెలంగాణ, టీ న్యూస్ మధ్యమాల ద్వారా తెలంగాణ వాణిని వినిపించారు. నాడు తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన వీటన్నింటిపై నేడు రేవంత్ రెడ్డి కక్ష కట్టారు. గొంతు నులిమి చంపాలని చూస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ అస్తిత్వ పతాకగా నిలిచే తెలంగాణ తల్లి రూపాన్ని మార్చేశారు. బతుకమ్మను కనుమరుగు చేయాలనే కుట్రతో కొత్త తెలంగాణ తల్లి చేతుల నుంచి తొలగించేశారు. ఈ నేపథ్యంలో మన అస్తిత్వాన్ని సంస్కృతిని కాపాడుకోవాలంటే రజతోత్సవాల వేదికగా వీటిని పునశ్చరణ చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఈన కాచి నక్కల పాలైనట్టు.. అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న తెలంగాణ.. విధ్వంసకారుడైన రేవంత్‌రెడ్డి చేతిలో పడి ఇబ్బందులు పడుతున్నది. రేవంత్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ అస్తిత్వంపై, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై, ఆత్మాభిమానంపై, చిహ్నాలపై దాడి చేస్తున్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో 10 ఏండ్ల పాటు కడుపున పెట్టుకొని, కష్టనష్టాలకోర్చి సాధించుకున్న ప్రగతిని వెనక్కి నెడుతున్నారు. ఆకాశమే హద్దుగా నింగిలోకి దూసుకెళ్తున్న అభివృద్ధిని రేవంత్‌రెడ్డి అధఃపాతాళంలోకి తొ క్కుతున్నారు. మతిభ్రమించి కేసీఆర్‌ను నిందిస్తున్నారు. గురుకులాలు నెలకొల్పి పే దింటి బిడ్డల భవిష్యత్తును హిమాలయ శిఖరాలకు చేర్చిన కేసీఆర్ పై మంచి, మానవత్వం మరిచిన రేవంత్ రెడ్డి అక్కసు వెళ్లగకుతున్నారు. పారిశ్రామికీకరణ ద్వారా తె లంగాణను తీర్చిదిద్ది లక్షల మంది యువతకు ఉపాధి చూపిన కేసీఆర్ గురించి నోటికొచ్చినట్టు వాగుతున్నారు. ఈ ప్రాంతం పడ్డ కష్టాలను, ఈ గడ్డపై మమకారంతో కేసీఆర్ చేసిన కృషిని తలచుకోవాల్సిన సమయం ఇది. రేవంత్‌రెడ్డి చేతిలో ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకునేందుకు మరో పోరాటానికి సమాజాన్ని సమాయత్తపర్చే అవసరమున్నది. అందుకు సరైన వేదిక రజతోత్సవాలు. తెలంగాణ విజయాల వెనుక ఉన్న కృషి, ఆర్ద్రత, విజన్, ఆలోచనలను రజతోత్సవాల వేదికగా తెలంగాణ సమాజానికి చెప్పుకోవాల్సిన అవసరం ఉన్నది. ప్రజల పోరాటం, తెలంగాణ కోసం పడ్డ కష్టనష్టాలు, అందర్నీ సమీకృతం చేసిన కేసీఆర్ కృషి, రాష్ట్రం సాధించాక జరిగిన అభివృద్ధి, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలు తదితర అంశాలకు రజతోత్సవాలు ప్రతిబింబం కావాల్సిన అవసరం ఉన్నది. పరాయి పాలకుల చెర నుంచి తెలంగాణ తల్లిని రక్షించేందుకు కేసీఆర్ సలిపిన పోరాటాన్ని రజతోత్సవాల వేదికగా యాది చేసుకోవాలి. రేవంత్‌రెడ్డి పాలనలో కూలిపోతున్న మన తెలంగాణ కలల సౌధాన్ని అక్కడి నుంచే మళ్లీ నిర్మించుకోవాలి. తెలంగాణను మళ్లీ గెలిపించుకొని, మనమూ గెలవాలి.

## వీసా కావాలంటే సోషల్ మీడియా వివరాలు వెల్లడించాల్సిందే

### అమెరికా కొత్త నిబంధన



అమెరికా వీసా, గ్రీన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే భారతీయులు ఇమ్మిగ్రేషన్ దరఖాస్తులతోపాటు తమ సోషల్ మీడియా ఖాతాల సమాచారాన్ని కూడా ఇప్పుడు అందచేయాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని అమెరికా హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్(డీహెచ్ఎస్) మార్చి 5న ఓ నోటీసులో వెల్లడించింది. గ్రీన్ కార్డులు, పౌరసత్వం, ఇతర ప్రయోజనాలు కోరుతూ దరఖాస్తు చేసుకునే భారతీయులు సహా ఏటా 35 లక్షల మందికిపైగా విదేశీయుల నుంచి ఈ సమాచారాన్ని కోరనున్నట్టు డీహెచ్ఎస్ ప్రకటించింది. ఇమ్మిగ్రేషన్ స్క్రీనింగ్‌ను కట్టుదిట్టం చేయాలన్న ఉద్దేశంతో ఈ ఏడాది జనవరిలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేసిన 14161 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో భాగంగా ఈ ప్రతిపాదన ఉంది. కొత్త నిబంధన మేరకు దరఖాస్తుదారులు తొమ్మిది ప్రధాన ఇమ్మిగ్రేషన్ ఫారాలలో తమ సోషల్ మీడియా ఖాతాల వివరాలను అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్‌కు అందచేయవలసి ఉంటుంది. పాస్‌వర్డ్ తెలియచేయవలసిన అవసరం లేదు. ఈ సమాచారాన్ని దరఖాస్తుల గుర్తింపును తనిఖీ చేసేందుకు, జాతీయ భద్రతా ముప్పులను అంచనా వేసేందుకు ఉపయోగిస్తారు. భారతీయ ఇమ్మిగ్రెంట్లు ముఖ్యంగా స్టెమ్ ప్రొఫెషనల్స్, హెచ్-1బీ ఆశావహులు, ఈబీ-5 పెట్టుబడిదారులకు ఈ కొత్త నిబంధనతో నిఘా మరింత అధికమవుతుంది. సాధారణ ఆన్‌లైన్ సంభాషణలు కూడా సమీక్షకు గురవుతాయని ఇమ్మిగ్రేషన్ నిపుణులు హెచ్చరించారు. ఆన్‌లైన్‌లో వ్యక్తుల ప్రవర్తనపై నిఘా ఉంటుందని, పోస్టులు, కామెంట్లు, చాటింగ్‌లపై సమీక్ష ఉండే అవకాశం ఉందని వారు తెలిపారు.

# పరిశుభ్రం.. ఆరోగ్యకరం!



నేటితరం మహిళలు నవ్యతకు పెద్దపీట వేస్తున్నారు. కాలి చెప్పులు మొదలుకొని.. కళ్ల కాటుక వరకూ అన్నీ ఆధునికంగా ఉండాలని కోరుకుంటున్నారు. ఆధునిక వస్తువులతో అనేక ప్రయోజనాలు పొందుతున్నా.. కొన్ని విషయాల్లో మాత్రం పాతకాలపు పద్ధతులనే పాటిస్తున్నారు. ముఖ్యంగా, నెలసరి సమయంలో ఉపయోగించే 'మెన్‌స్ట్రువల్ కప్' విషయంలో.. భారతీయ మహిళలు ఇప్పటికీ అపనమ్మకంతోనే ఉన్నారట. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) లక్నో.. ఇటీవల నిర్వహించిన ఒక అధ్యయనం ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ క్రమంలో ఆరోగ్యంతోపాటు పర్యావరణానికీ అనుకూలంగా ఉండే 'మెన్‌స్ట్రువల్ కప్' వాడకం పెంచేలా మహిళలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నదని గైనకాలజిస్టులు చెబుతున్నారు. పునర్వినియోగించే అవకాశమున్న ఈ సిలికాన్ కప్‌లను.. సాధారణ ప్యాడ్‌ల కన్నా ఎక్కువ సమయంపాటు ఉపయోగించొచ్చు.రోజూ ఆరు నుంచి ఎనిమిది గంటల వరకూ వాడుకోవచ్చు. రక్తస్రావం తక్కువగా ఉన్నట్టయితే.. 12 గంటల వరకూ మార్చుకున్నా ఫర్వాలేదని గైనకాలజిస్టులు అంటున్నారు. దీర్ఘకాలంలో వాడే సాధారణ ప్యాడ్‌లకన్నా.. ఇది ఎంతో చవకైనది కూడా. వీటిని తరచుగా మార్చాల్సిన అవసరం ఉండదు. అంతేకాకుండా.. ప్యాడ్ వల్ల వచ్చే అలర్జీలు, ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. అయితే, ఈ 'మెన్‌స్ట్రువల్ కప్' మొదటిసారి ఉపయోగించేవారికి కాస్త అసౌకర్యంగా ఉంటుంది. వాటిని శుభ్రం చేయడం కూడా చిరాకుగా అనిపిస్తుంది. కానీ, ఇవి మహిళల ఆరోగ్యానికి, పరిశుభ్రతకు ఎంతో ఉపయోగపడతాయని పలు అధ్యయనాలు వెల్లడించాయి. అయితే.. 'మెన్‌స్ట్రువల్ కప్' ఎంచుకునే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. మహిళలకు సరిపడే రకాలనే ఎంచుకోవాలి. వాటిని సురక్షితంగా అమర్చుకోవడం కూడా చాలా ముఖ్యమైన విషయం.

# మూత్రంలో రక్తం వస్తే కిడ్నీల్లో ఫిల్టర్లు దెబ్బతిన్నట్లేనా





కిడ్నీలు.. మన శరీరంలోని విషతుల్యమైన పదార్థాలను వడపోసి మూత్రం ద్వారా బయటికి పంపుతాయి. హార్మోన్లు, ఎంజైమ్స్ విడుదలలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి మనిషికీ చిక్కుడు గింజ ఆకారంలో రెండు మూత్రపిండాలు ఉంటాయి. ఒక్కో మూత్రపిండంలో 10 లక్షల నుంచి 12 లక్షల ఫిల్టర్లు ఉంటాయి. రక్తాన్ని వడపోస్తూ అందులోని వ్యర్థాలను తొలగించడమే వీటి పని. ఈ ప్రక్రియలో భాగంగా కొంత ప్రొటీన్ మూత్రం ద్వారా బయటికి వెళ్తుంది. ఈ ప్రొటీన్ ఎక్కువ మోతాదులో బయటికి వెళ్లినప్పుడు కిడ్నీలు 'గ్లోమెరులార్' వ్యాధికి గురవుతాయి. తీవ్రంగా దెబ్బతింటాయి కూడా. ఈ వ్యాధికి సంబంధించి లోతైన పరిశోధనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం అత్యాధునిక ఔషధాలు, సమర్థమైన చికిత్సా పద్ధతులు అందుబాటులో ఉన్నాయి.రక్తాన్ని వడపోయడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తాయి కిడ్నీలు. వాటిలోని సూక్ష్మమైన రక్తనాళికలు ఒక గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. ఆ సముదాయాన్నే 'గ్లోమెరులార్స్' అంటారు. వాడుక భాషలో 'ఫిల్టర్స్' అనీ పిలుస్తారు. ఒక్కో కిడ్నీలో 10లక్షల నుంచి 12లక్షల వరకు గ్లోమెరులార్స్ ఉంటాయి. తక్కువ బరువుతో పుట్టే పిల్లల్లో జన్మతః ఫిల్టర్లు తక్కువ సంఖ్యలో ఉంటాయి. వయసు పెరుగుతున్నప్పుడు కూడా ఫిల్టర్ల సంఖ్య క్రమంగా తగ్గుతుంది.అయినా కిడ్నీల పనితనంలో ఎలాంటి మార్పూ ఉండదు. ఏదైనా కారణం వల్ల ఈ ఫిల్టర్లు దెబ్బతిన్నప్పుడు, మూత్రం ద్వారా ఎక్కువ మోతాదులో ప్రొటీన్ బయటికి వెళ్లిపోతుంది. దీనివల్ల కిడ్నీలు దెబ్బ తింటాయి. సాధారణంగా, ఎవరికైనా 20-50 మిల్లీగ్రాముల ప్రొటీన్ మూత్రంలో పోవడం సహజమే. అంతకు మించి.. అంటే, ఒక గ్రాము లేదా అంతకంటే ఎక్కువ వెళ్లిపోతే మాత్రం సదరు రోగికి కిడ్నీ సమస్యలు ఉన్నాయనిచెప్పవచ్చు.మూడు గ్రాములకు మించి ప్రొటీన్ విడుదలైన పుడు దాన్ని 'నెఫ్రోటిక్ సింద్రోమ్' అంటారు. ఈ రుగ్మత అప్పుడే పుట్టిన పిల్లల నుంచి వృద్ధుల వరకు ఏ వయసు వారికైనా రావచ్చు. రక్తంలో ప్రొటీన్ అనేది చాలా అవసరం. మోతాదుకు మించి బయటికి పోయినప్పుడు కిడ్నీలు విఫలం అవుతాయి. 'గ్లోమెరులార్' వ్యాధి తత్వమే ఇది. ఫలితంగా అనేకానేక రుగ్మతలు చుట్టుముడతాయి. గ్లోమెరులార్ వ్యాధులు ప్రధానంగా పది రకాలు. అందులో ఎక్కువ శాతం కనిపించేవి.ఇది నిపుణులు మొట్టమొదట గుర్తించిన గ్లోమెరులార్ వ్యాధి. దీనిపై ప్రపంచవ్యాప్తంగా అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. కొంతమందిలో ఈ జబ్బు సోకిన వెంటనే, అతి వేగంగా ముదురుతుంది. వ్యాధిని గుర్తించేలోపే జరగరాని నష్టం జరిగిపోతుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తుల్లో 70 శాతం మందికి ఐజీఏ నెఫ్రోపతి వల్లనే మూత్రపిండాలు దెబ్బతింటాయి. ఈ మధ్యకాలంలో యువత సైతం ఈ వ్యాధి బారిన పడుతున్నది. సాధారణంగా రుగ్మత లక్షణాలు పైకి పెద్దగా కనిపించవు. దీంతో వ్యాధి తీవ్రతను చాలామంది ఆలస్యంగా గుర్తిస్తారు.అప్పటికే కిడ్నీలు విఫలం అయిపోయి ఉంటాయి. ముఖ్యంగా ఈ వ్యాధి వల్ల రక్తపోటు పెరుగుతుంది. అందుకని, నలభై ఏండ్లలోపు వారిలో అధిక రక్తపోటు సమస్యలు కనిపిస్తే.. వెంటనే మూత్రపిండ పరీక్షలు చేయించుకోవాలి. ప్రొటీన్, ఎర్ర రక్తకణాలు మూత్రంలో ఎక్కువగా పోతున్నట్టు గుర్తిస్తే గ్లోమెరులార్ రుగ్మతతో బాధపడుతున్నట్టు అనుమానించాల్సి ఉంటుంది. సాధారణంగా రక్తంలో క్రియాటిన్.

1.2 ఎంజీ ఉండాలి. అలా కాకుండా

1.3 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే కిడ్నీ సమస్య ఉన్నట్టు.

2. మెంరబ్రేనస్ నెఫ్రోపతి

ఐజీఏ నెఫ్రోపతి తరువాత ఎక్కువగా కనిపించే కిడ్నీ వ్యాధి. ఇది కూడా స్త్రీ, పురుషులు ఇద్దరిలో రావచ్చు. దీనివల్ల రక్తపోటు పెరుగుతుంది.

3. ల్యూపస్ నెఫ్రోపతి

మహిళల్లో ఎక్కువగా వచ్చే వ్యాధి. అందుకని వారిలో రక్తపోటు అకస్మాత్తుగా పెరిగిపోతే .. వెంటనే కిడ్నీ పరీక్షలు చేయించడం ఉత్తమం. మూత్రంలో ప్రొటీన్ ఎక్కువ మోతాదులో పోతున్నట్లు నిర్ధారణ జరిగినా కూడా.. కిడ్నీ సమస్యగా గుర్తించి

తదుపరి పరీక్షలు చేయించాలి. వ్యాధి దశను కచ్చితంగా గుర్తించి, చికిత్స అందించాలి.

4. ఎంసీడీ నెఫ్రోపతి

మినిమల్ చేంజ్ డిసీజ్.. ఎంసీడీ నెఫ్రోపతి అనేది చిన్నపిల్లల్లో వచ్చే కిడ్నీ వ్యాధి. తొలిదశలోనే కనిపెట్టి, కచ్చితమైన వైద్యం చేయించాలి.

5. అమైలైడోసెస్ నెఫ్రోపతి

ఈ వ్యాధి వృద్ధుల్లో ఎక్కువగా వస్తుంది. నలభై దాటిన తరువాత కనీసం సంవత్సరానికి ఒక సారైనా కిడ్నీ పనితీరు పరీక్షలు చేయించుకోవాలి.

6. ఎక్లాంప్సియా నెఫ్రోపతి

ఇది గర్భిణులలో వస్తుంది. వారిలో అకస్మాత్తుగా రక్తపోటు పెరిగిపోతుంది. అందుకే, అసాధారణంగా పెరిగే బీపీని నిర్లక్ష్యం చేయకూడదు.

### అందుబాటులోని చికిత్సలు..

వ్యాధి ప్రారంభ దశ అయితే.. మందులతో చికిత్స చేయవచ్చు. మొదటి దశలో ఉన్నప్పుడు మాత్రమే ఇవి మంచి ఫలితాలను ఇస్తాయి. వ్యాధి రెండో దశకు చేరితే డయాలసిస్ చేయాల్సి ఉంటుంది. వ్యాధి చివరి దశ లేదా మూడో దశకు చేరితే.. కిడ్నీ మార్పిడి ఒక్కటే మార్గం. పరిస్థితి అంతవరకు రాకుండా జాగ్రత్త పడాలి.తక్కువ బరువుతో పుట్టే పిల్లల్లో జన్మతః ఫిల్టర్లు తక్కువ సంఖ్యలో ఉంటాయి. వయసు పెరుగుతున్నప్పుడు కూడా ఫిల్టర్ల సంఖ్య క్రమంగా తగ్గుతుంది.అయినా కిడ్నీల పనితనంలో ఎలాంటి మార్పూ ఉండదు. ఏదైనా కారణం వల్ల ఈ ఫిల్టర్లు దెబ్బతిన్నప్పుడు, మూత్రం ద్వారా ఎక్కువ మోతాదులో ప్రొటీన్ బయటికి వెళ్లిపోతుంది. దీనివల్ల కిడ్నీలు దెబ్బ తింటాయి. సాధారణంగా, ఎవరికైనా 20-50 మిల్లీగ్రాముల ప్రొటీన్ మూత్రంలో పోవడం సహజమే. అంతకు మించి.. అంటే, ఒక గ్రాము లేదా అంతకంటే ఎక్కువ వెళ్లిపోతే మాత్రం సదరు రోగికి కిడ్నీ సమస్యలు ఉన్నాయనిచెప్పవచ్చు.మూడు గ్రాములకు మించి ప్రొటీన్ విడుదలైన పుడు దాన్ని 'నెఫ్రోటిక్ సింద్రోమ్' అంటారు. ఈ రుగ్మత అప్పుడే పుట్టిన పిల్లల నుంచి వృద్ధుల వరకు ఏ వయసు వారికైనా రావచ్చు. రక్తంలో ప్రొటీన్ అనేది చాలా అవసరం. మోతాదుకు మించి బయటికి పోయినప్పుడు కిడ్నీలు విఫలం అవుతాయి. 'గ్లోమెరులార్' వ్యాధి తత్వమే ఇది. ఫలితంగా అనేకానేక రుగ్మతలు చుట్టుముడతాయి. గ్లోమెరులార్ వ్యాధులు ప్రధానంగా పది రకాలు. అందులో ఎక్కువ శాతం కనిపించేవి.

# నాడులు చెదరకుండా మెదడుకు అండాదండా



మెదడులో గడ్డ అనగానే ఉలికిపడతాం. ప్రాణభయంతో వణికిపోతాం. కానీ గడ్డ ఎలాంటిదైనా, ఎంత పరిమాణంలో ఉన్నా, ఏ రకమైనా%ూ% దాన్నుంచి విముక్తి కలిగించి ప్రాణాలను తిరిగి నిలబెట్టే సురక్షితమైన, అంతిమ చికిత్స 'ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్' ఆపరేషన్. మెదడుకు సంబంధించిన గడ్డల విషయంలో ఈ సర్జరీ విధానాన్ని మించిన సమర్థమైన, ఫలవంతమైన, సురక్షితమైన చికిత్స ఇప్పటివరకు ఇంకొకటి లేదు.కిరణ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్.. 32 ఏండ్లు. ఆఫీసులో సహోద్యోగులతో మాట్లాడేటప్పుడు అతనికి ఉన్నట్టుండి నాలుక సహకరించడం మానేసింది. ఎందుకిలా జరుగుతుందని వైద్యులను కలిసి పరీక్షలు చేయిస్తే, మెదడులో క్యాన్సర్ గడ్డ మాటలకు సంబంధించిన నాడిని నొక్కేస్తున్నట్టు తేలింది. మెదడులో క్యాన్సర్ గడ్డ అనగానే కిరణ్ సర్జరీ గురించి ఎంతో భయపడిపోయాడు. మెదడుకు సర్జరీ అంటే ఏమైనా జరగవచ్చు. ఏమాత్రం పొరపాటు జరిగినా నాడులు దెబ్బతిని మాట పూర్తిగా పోవచ్చు. అంతకుమించిన నష్టం కూడా జరిగే ప్రమాదం ఉంది. అయితే తన భయాలన్నీ అర్థం లేనివని సర్జరీ తర్వాత కిరణ్‌కు అర్థమైంది. సర్జరీతో క్యాన్సర్ నుంచి శాశ్వత విముక్తి పొందడమే కాకుండా, మునుపటిలా ధారాళంగా మాట్లాడగలుగుతున్నాడు. మెదడులో గడ్డల చికిత్సలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న అత్యాధునిక ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ, న్యూరో నేవిగేషన్, న్యూరో మానిటరింగ్ పరికరాలు, సౌకర్యాలు, అనుభవజ్ఞులైన న్యూరో సర్జన్ డాక్టర్ల వల్లే ఇది సాధ్యపడింది. క్లిష్టమైన నాడీ విభాగానికి సంబంధించిన మెదడు సర్జరీలలో ఉపయోగించే ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ టెక్నిక్‌ల గురించి, ఈ చికిత్స ఉపయోగాల గురించి తెలుసుకోవాలి.

### మెదడులో గడ్డలు..

మెదడులో క్యాన్సర్ (మాలిగ్నెంట్) లేదా క్యాన్సర్ కాని (బినైన్) రెండు రకాల గడ్డలు తలెత్తుతూ ఉంటాయి. ఇవి ఏర్పడ్డ ప్రదేశాన్ని బట్టి అక్కడి నాడులతో సంబంధం ఉన్న అవయవాలు ప్రభావితమవుతూ ఉంటాయి. ఇలాంటప్పుడు సర్జరీతో ఆ ప్రదేశంలో గడ్డను తొలగించాలి. ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ విధానం అందుబాటులోకి రాకముందు మెదడులోని గడ్డలను తొలగించే సర్జరీ సమయంలో కేవలం కంటికి కనిపించినంత మేరకే గడ్డను తొలగించేవారు. ఆ సమయంలో అక్కడి నాడులు ఎంతమేరకు పనిచేస్తున్నాయి? వాటికి స్పందనలు ఉన్నాయా? అనే విషయాలను వైద్యులు తెలుసుకునే వీలు ఉండేది కాదు. దాంతో నాడికి నష్టం జరగకుండా గడ్డను తొలగించడం మీదే వైద్యులు దృష్టి పెట్టేవారు. ఆ జాగ్రత్తలో భాగంగా నాడికి నష్టం జరగకుండా ఉండటం కోసం తొలగించే వీలున్నా కొంత క్యాన్సర్ గడ్డను అలాగే వదిలేసి, కుట్లు వేసేవారు. అలా సర్జరీ ముగిసిన తర్వాత రేడియేషన్, కీమోథెరపీలతో క్యాన్సర్ నయం చేసేవారు. కానీ, పూర్తిగా తొలగించకుండా వదిలేసిన ఆ కొద్ది క్యాన్సర్ గడ్డ తర్వాతి కాలంలో పెరిగి సమస్యలు తెచ్చి పెడుతుంది. దీంతో రెండోసారి సర్జరీ అవసరం పడేది. అయినా కూడా పూర్తి ప్రయోజనం దక్కడం అనుమానమే.కాబట్టి, బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ సమయంలో నాడులు దెబ్బతినకుండా ఉండాలంటే క్యాన్సర్ గడ్డ చుట్టూ ఉన్న నాడులకు ఏయే అవయవాలతో సంబంధం ఉందో, ఆ అవయవాలు స్పందిస్తున్నాయా లేదా అనేది గమనిస్తూ ఉండాలి. ఉదాహరణకు, కాలుకు సంబంధించిన నాడులకు స్పందనలు ప్రసారం చేసే మెదడులోని ఓ భాగంలో గడ్డ ఏర్పడింది అనుకుందాం. ఆ ప్రదేశంలో నాడి చుట్టూ పరుచుకుని ఉన్న ఆ గడ్డను తొలగిస్తున్నప్పుడు మెదడు నుంచి ఆ నాడికి సంకేతాలు అందుతున్నాయో, లేదో గమనిస్తూ సర్జరీ చేయవలసి ఉంటుంది. ఇలాంటి వీలు ఉంటేనే వైద్యులు గడ్డను నూటికి నూరు శాతం తొలగించగలుగుతారు. ఇందుకు ఇంట్రా ఆపరేటివ్ సర్జరీలోని 'న్యూరో మానిటరింగ్' అనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం దోహదపడుతుంది. అయితే, ఈ చికిత్సలో నాడులకు మెదడు నుంచి అందే స్పందనలను తెలుసుకోవాలంటే రోగిని మెలకువతో ఉంచి సర్జరీ చేయాలి. అందువల్ల మిగతా సర్జరీల్లో లాగ రోగికి జనరల్ అనస్తీషియా ఇవ్వడం సాధ్యపడదు. కాబట్టి నొప్పి తెలియకుండా, రోగిని మెలకువగా ఉంచే ప్రత్యేకమైన మత్తు ఇంజెక్షన్లు ఇస్తారు. ఇలాచేసే సర్జరీని అవేక్ సర్జరీ అంటారు.న్యూరో మానిటరింగ్ సాయంతో ఆపరేషన్ థియేటర్‌లో ఉండే టెక్నీషియన్లు%ూ% సర్జరీ చేస్తున్నప్పుడు నాడుల స్పందనను గమనిస్తూ, ఏ చిన్న తేడా వచ్చినా వైద్యులను అప్రమత్తం చేస్తారు. దాంతో వైద్యులు నాడి దెబ్బతినకుండా ఎంతో జాగ్రత్తగా గడ్డను తొలగిస్తారు. నాడి దెబ్బతింటున్నది అని హెచ్చరికలు వస్తే, మరింత లోతుకు వెళ్లకుండా ఆగిపోతారు. మరీ ముఖ్యంగా ఇలాంటి గడ్డల కారణంగా నాడులు దెబ్బతిని ముఖాన్ని అందవిహీనంగా మార్చేసే పాక్షిక పక్షవాతానికి గురికాకుండా ఉండాలంటే ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ చికిత్సనే ఆశ్రయించాలి. మిగిలిపోయిన గడ్డను కీమోథెరపీ, రేడియేషన్లతో కరిగించవచ్చు. ఇలా జాగ్రత్త పడటం వల్ల నాడి సురక్షితంగా ఉండి, ముఖం యథాతథంగా ఉంటుంది. దాంతో జీవన నాణ్యత పెరుగుతుంది. అదే సమయంలో క్యాన్సర్ నుంచి పూర్తి విముక్తి దక్కుతుంది.

### గడ్డకు త్రీడి రూపం..

న్యూరో నేవిగేషన్ నేవిగేషన్ అంటే 'దారి చూపించడం'. మెదడు, దానిలో గడ్డ, అది పెరిగిన తీరు, మెదడులో అది చొచ్చుకువెళ్లిన దూరం, గడ్డవల్ల నాడుల మీద పడే ఒత్తిడి.. ఇవన్నీ కంటితో చూసి కనిపెట్టలేం! కానీ ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ చికిత్సా విధానంలోని న్యూరో నేవిగేషన్ మెదడు, గడ్డ, నాడులు%ూ% ఈ మూడిటిని మూడు కోణాల్లో స్పష్టంగా చూపిస్తుంది. ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రాని రోజుల్లో వైద్యులు కేవలం తమ అనుభవాన్ని బట్టి గడ్డ పరిమాణాన్ని, ప్రదేశాన్ని అంచనా వేసి సర్జరీతో తొలగించేవారు. ఇలా చేయడం వల్ల నాడులు దెబ్బతినవచ్చు. గడ్డ ఎంతోకొంత మెదడులోనే మిగిలిపోవచ్చు. లేదంటే గడ్డను తొలగించే క్రమంలో నాడులకు నష్టం జరిగి పక్షవాతం కూడా రావచ్చు. కానీ, న్యూరో నేవిగేషన్‌తో నాడులకు ఏమాత్రం నష్టం జరగకుండా నేర్పుగా, సమూలంగా గడ్డను తొలగిస్తున్నారు.

### సత్వర స్కానింగ్..

మెదడులో అవసరమైనంత మేరకు గడ్డ తొలగించి కుట్లు వేసిన తర్వాత, ఎంఆర్ఐ పరీక్షలో మరికొంత క్యాన్సర్ గడ్డ మిగిలిపోయిందని తేలితే? ఆ గడ్డను తొలగించడం కోసం మరొక సర్జరీ చేయడం శ్రమ, ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. అలాగని ఆ గడ్డను వదిలేస్తే అది తిరిగి పెరిగిపోయి ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి ఇలాంటి పొరపాట్లకు వీలు లేకుండా సర్జరీ చేస్తున్నప్పుడే, గడ్డను తొలగించి, తెరిచిన పుర్రెను మూయక ముందే ఎంఆర్ఐ స్కానింగ్ చేసే వెసులుబాటు ఈ ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ సర్జరీలో ఉంది. దీంతో అక్కడికక్కడే, అప్పటికప్పుడే గడ్డను పూర్తిగా తొలగించిందీ లేనిదీ తెలుసుకోవచ్చు. ఎంఆర్ఐ ఫలితాన్నిబట్టి గడ్డ ఇంకా మిగిలి ఉంటే వైద్యులు దాన్నికూడా సమూలంగా తొలగించి సర్జరీ ముగిస్తారు. దీనివల్ల క్యాన్సర్ నుంచి శాశ్వత విముక్తి కలుగుతుంది.

### ముదరక ముందే చికిత్స

క్యాన్సర్ అయినా, కాకపోయినా మెదడులో తలెత్తిన గడ్డలను తొలగించక తప్పదు. అయితే గడ్డ పరిమాణం పెరిగేకొద్దీ సమస్యలూ, నష్టం ఎక్కువవుతూ ఉంటాయి. కాబట్టి గడ్డ చిన్నదిగా ఉన్నప్పుడే త్వరపడాలి. చిన్నగడ్డ అయితే నరాలు దెబ్బతినకుండా ఉంటాయి. సర్జరీ తర్వాత క్యాన్సర్ నుంచి పూర్తిగా కోలుకునే అవకాశాలూ పెరుగుతాయి. క్యాన్సర్ తిరగబెట్టే పరిస్థితులూ తగ్గిపోతాయి. అలా కాకుండా గడ్డ పెద్దగా మారిన తర్వాత సర్జరీకి వెళ్తే ఎక్కువ నాడులకు నష్టం జరుగుతుంది. పైగా సర్జరీ తర్వాత కిమోథెరపీ, రేడియేషన్ అవసరం పెరుగుతుంది కూడా! ఇంకా క్యాన్సర్ తిరగబెట్టే ప్రమాదమూ ఎక్కువే.

### సర్జరీతో ఉపయోగాలు

మెదడులో గడ్డలను సమూలంగా తొలగించడంతోపాటు, ఎలాంటి దుష్ప్రభావాలకూ తావులేకుండా రోగికి నాణ్యమైన, మెరుగైన జీవితాన్ని అందించే ఉన్నతమైన చికిత్స ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్. ఈ సర్జరీతో మెదడులో గడ్డలను నూటికి నూరు శాతం తొలగించవచ్చు. అదే సమయంలో నాడులతోపాటు వాటినుంచి అవయవాలకు అందే స్పందనలను గమనిస్తూ, వాటిని కాపాడుకోవచ్చు. క్యాన్సర్ నుంచి శాశ్వత విముక్తి పొందవచ్చు. సర్జరీ నుంచి కోలుకునే సమయాన్నీ తగ్గించుకోవచ్చు. ఇన్ని ఉపయోగాలు మెదడులో గడ్డలను తొలగించే మరే ఇతర చికిత్సల్లోనూ ఉండవు.

### వెన్ను సమస్యలకు కూడా

పుట్టుకతో కొంతమంది పిల్లలకు వెన్ను తెరుచుకొని ఉంటుంది. మరికొందరికి వెన్నుపాము వంకరగా ఉంటుంది. తెరుచుకుని ఉన్న వెన్నును సర్జరీతో మూయడానికి కూడా ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ ఉత్తమ చికిత్సగా నిలుస్తుంది. ఇక వెన్నుపాము మధ్యలో ఉండే నాడుల సముదాయం దెబ్బతింటే అవయవాలు శాశ్వత పక్షవాతానికి గురయ్యే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, ఈ నాడులకు మెదడు నుంచి స్పందనల ప్రసారాన్ని గమనిస్తూ సర్జరీ చేయవలసి ఉంటుంది. ఈ వెసులుబాటు ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ విధానంలోనే ఉంది. అలాగే వంకరగా ఉన్న వెన్నుపూసలను సరిచేసే (స్కోలియాసిస్), వెన్ను నిటారుగా మార్చడానికి కూడా ఈ విధానాన్ని ఆశ్రయించవచ్చు. వెన్నులోని నాడులు దెబ్బ తినకుండా సురక్షితంగా ఉండేలా జాగ్రత్తపడుతూ, వెన్నును సరిచేయడం ఈ విధానంతోనే సాధ్యం. అంతేకాకుండా, వెన్నుపాములో గడ్డలను తొలగించడానికి కూడా ఈ విధానమే శ్రేయస్కరం.

### యశోదా ఆస్పత్రిలోనే..

ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ సదుపాయం దక్షిణ భారతదేశం మొత్తంలో ఒక్క సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రిలోనే అందు బాటులో ఉంది. ఈ పరికరాలను ఉపయోగించాలంటే శిక్షణ పొందిన మెరుగైన సాంకేతిక నిపుణులు అవసరం. ఇలాంటి ట్రెయిన్డ్ అనస్థీషియన్లు యశోదా ఆస్పత్రిలో పనిచేస్తున్నారు.

# అయోధ్యకు వెళ్తే వీటిని చూడడం అస్సలు మిస్సవ్వొద్దు











యావత్ భారతదేశం దృష్టంతా అయోధ్య వైపే ఉన్నది. రామ మందిరం ప్రారంభోత్సవంతో పాటు రామ్‌లల్లా విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ కనుల పండువలా సాగింది. ఎన్నో శతాబ్దాల భారతీయుల కల సాకారమైంది. ఈ క్రమంలో భారతంలో పండుగ వాతావరణం నెలకొన్నది. దాదాపు 500 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఆలయం రూపుదిద్దుకొని బాల రాముడు భక్తులకు సాక్షాత్కరించాడు. ఈ నేపథ్యంలో చాలా మంది రాముడి జన్మస్థలమైన అయోధ్యకు వెళ్లాలని భావిస్తుంటారు. అయితే, కేవలం అయోధ్యలో రామ మందిరమే కాకుండా ఇంకా ఎన్నో ప్రసిద్ధి ఆలయాలు, ప్రదేశాలు సైతం ఉన్నాయి. ఎవరైనా అయోధ్యకు వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటే ఈ ప్రాంతాలను సైతం చూడడం అస్సలు మిస్సవ్వొద్దు. అక్కడ ఏయే చారిత్రక, పర్యాటక ప్రాంతాలున్నాయో ఓలుక్కేద్దాం..!

### హనుమాన్ గర్హి

అయోధ్యలో మరో చారిత్రాత్మక ఆలయం ఉన్నది. అదే హనుమాన్‌గర్హి. ఇక్కడ గుహ కూడా ఉంటుంది. ఇందులోనే హనుమంతుడు నివసిస్తున్నాడని ఇక్కడి ప్రజల విశ్వాసం. అందుకు అయోధ్యకు వెళ్లిన ప్రతి ఒక్కరూ హనుమాన్ గర్హిని సైతం తప్పక దర్శిస్తుంటారు. హనుమాన్ గర్హి ఆలయం నాలుగు వైపుల కోట ఆకారంలో ఉంటుంది. ప్రతి మూలలో వృత్తాకార ప్రాకారాలు కనిపిస్తాయి. ప్రధాన ఆలయానికి చేరుకోవడానికి 76 మెట్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ హనుమంతుడు ఆరు అంగులాల ఎత్తులో బాలుడి రూపంలో కనిపిస్తాడు. తల్లి అంజనీదేవి ఒడిలో ఉన్నట్లుగా ఉంటుంది. హనుమంతుడిచే రామనామం రాయబడిన వెండి తులసీహారం అలంకరించి ఉంటుంది. ఆలయ గోడలపై హనుమాన్ చాలీసా శ్లోకాలు కనిపిస్తాయి. ఆలయంలో ఓ స్తంభం ఉంటుంది. దాన్ని విజయం స్తంభంగా పిలుస్తుంటారు. అయోధ్యలోని రామ మందిరాన్ని సందర్శించే భక్తులు ముందుగా హనుమాన్ గర్హిని దర్శించడం ఆనవాయితీ.

### కనక్ భవన్

అయోధ్యలో రామాయణ కాలానికి చెందిన కనక్ భవన్ సైతం ఉంది. శ్రీరాముడు సీతాదేవిని వివాహమాడిన తర్వాత కైకేయి సీతాదేవికి కానుకగా ఇచ్చినట్లు స్థల పురాణం చెబుతున్నది. ఈ భవనం సీతారాముల ఆంతరంగీక భవనంగా ఉండేదని ప్రతీతి. అయోధ్యలో ఉన్న ఈ భవన్ అద్భుతమైన శిల్పకళా వైభవానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ భవనంలో సీతారాముల విగ్రహాలుంటాయి. త్రేతాయుగం నాటి ఈ భవనం శిథిలావస్థకు చేరితే ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు స్వయంగా నిర్మించాడని చరిత్ర చెబుతున్నది. మధ్యయుగ కాలంలో విక్రమాదిత్య చక్రవర్తి, ఆ తర్వాత ఓర్చా రాణి వృషభాను కున్వారి పునరుద్ధరించినట్లు స్థల పురాణం చెబుతున్నది. గర్భాలయంలో సీతాదేవితో కలిసి శ్రీరాముడు దర్శనమిస్తాడు.

### సరయూ ఘాట్

అయోధ్యకు వెళ్లే వారి తప్పనిసరిగా సరయూ ఘాట్‌ను తప్పకుండా సందర్శించాల్సిందే. ప్రతి సంవత్సరం రామనవమి, దీపావళి, విజయదశమి వంటి పర్వదినాలలో వేలాది మంది ప్రజలు సరయూ నది ఒడ్డుకు వస్తుంటారు. ఈ నది గురించి పురాతన హిందూ గ్రంథాల్లోనూ ప్రస్తావించారు. శతాబ్దాలుగా యాత్రికులు, పర్యాటకులను ఆకర్షిస్తోంది. అయోధ్య పట్టణాన్ని ఆనుకొని ప్రవహిస్తుంది. ఈ నదిలోనే రామలక్ష్మణులు అవతారాలు చాలించారని భక్తుల విశ్వాసం. ఈ నదిని గోగ్రానది అని సైతం పిలుస్తుంటారు.

### తులసీ భవన్..

రామచరితమానస్, హనుమాన్ చాలీసాను రచించిన గోస్వామి తులసీదాస్ జ్ఞాపకార్థం నిర్మించారు. తులసీ స్మారక్ భవన్‌లో అయోధ్య శోధ్ సంస్థాన్ (అయోధ్య పరిశోధన కేంద్రం)గా ఉంది. అయోధ్య నగరం సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సాహిత్య సంప్రదాయాలను అధ్యయనం చేస్తుంది. అయోధ్యలో రామచరిత్ మానస్ రచయిత, సాధువు కవి గోస్వామి తులసీదాస్ జీకి అంకితం చేసిన స్మారక చిహ్నం కూడా కొలువై ఉంది. దీనినే తులసి స్మారక్ భవన్ అని పిలుస్తారు. ఇక్కడ ప్రార్థనలు, భక్తి సంగీతం, నాటకాలు, రాంలీలా, రామకాంత పారాయణ, తదితర కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తారు. ఈ భవనంలో ఉన్న అయోధ్య రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో గోస్వామి తులసీదాస్ సాహిత్య రచనల పెద్ద భాండాగారం సైతం ఉన్నది.

### నాగేశ్వరనాథ్ ఆలయం

అయోధ్య రామాలయం సందర్శించిన అనంతరం ఇక్కడే కొలువైన నాగేశ్వర్ నాథ్ ఆలయాన్ని సైతం తప్పకుండా దర్శించుకోవాలి. శ్రీరాముడు స్వయంగా శివలింగాన్ని ప్రతిష్టించించిన ఆలయమే ఈ నాగేశ్వరనాథ్ ఆలయమని స్థలపురాణం చెబుతున్నది. ఆలయంలోని శివలింగానికి భక్తులు సరయూనది నుంచి నీటిని తీసుకువచ్చి అభిషేకం చేస్తుంటారు. ఈ ఆలయాన్ని రాముడి కుమారుడు కుశుడు నిర్మించాడని ప్రతీతి. 1750 లో నవాబ్ సఫ్దర్ జంగ్ మంత్రి నావల్ రాయ్ ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. ఈ ఆలయాన్ని సందర్శించడానికి సరైన సమయం శివరాత్రి. ఇక్కడ శివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఆ రోజున శివుడి బరాత్ (ఊరేగింపు) సైతం జరుపుతారు.అయోధ్య ఆధ్యాత్మిక ప్రదేశాలతో పర్యాటక ప్రాంతాలు సైతం ఉన్నాయి. ఇందులో ఒకటి గులాబ్ బారీ. నగరంలోని అత్యంత అందమైన తోటల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి పచ్చదనం పర్యాటకుల్ని ఎంతగానో ఆకట్టుకుంటుంది. 8వ శతాబ్దంలో ఈ తోటలో అనేక రకాల రంగురంగుల గులాబీ మొక్కలను నాటారు. ఇక్కడ 1753-1775 మధ్య అయోధ్యను పాలించిన పాలించిన అవధ్ మూడో నవాబ్ అయిన షుజా-ఉద్-దౌలా సమాధి ఉంటుంది. దేశంలోని అన్ని ప్రాంతాలలకు చెందిన ప్రకృతి ప్రేమికులను, వృక్షశాస్త్రజ్ఞులను గులాబీలు ఆకర్షిస్తాయి. ఇస్లామిక్ నిర్మాణ శైలి సమాధి ఉంటుంది. గార్డెన్‌లోకి ప్రవేశించగానే భారతదేశ జాతీయ చిహ్నంతో కూడిన పెద్ద స్తంభం అందరికీ స్వాగతం పలుకుతుంది. గార్డెన్‌లో అందమైన మసీదు, దాని పక్కనే చిన్న వాచ్‌టవర్ ఉన్నది. సమాధి వంపు మార్గాల గుండా నడుస్తూ వెళ్తుంటో ఆ అనుభూతే వేరు.అయోధ్యలో ప్రకృతి సౌందర్యంతో నిండిన చారిత్రక ప్రదేశాల్లో మోతీ మహల్ ఒకటి. చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన ఫైజాబాద్‌లో ఉన్న ఒక స్మారక చిహ్నం. చాలా మంది మోతీ మహల్‌ను 'పెర్ల్ ప్యాలెస్' అని కూడా పిలుస్తుంటారు. మోతీ మహల్ అయోధ్య పట్టణానికి కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉంది. 1743 ఏడీలో నిర్మించబడిన ఈ ప్యాలెస్ అప్పటి నవాబ్ షుజా-ఉద్-దౌలా భార్య రాణి బేగం ఉన్మతుజ్జోహ్రా బాను నివాసంగా ఉండేది. మొఘల్ వాస్తుశిల్పకళ భవనంలో అద్భుతంగా నిలుస్తుంది.






# ఫోటో దిగితే పెళ్లి చేసేస్తారా? పెళ్లి రూమర్లపై త్రిష అసహనం

త్రిష ఇప్పటికీ పెళ్లి చేసుకోకపోవడంతో ఎప్పటికప్పుడు ఆమె పెళ్లి గురించి సోషల్ మీడియాలో వార్తలొస్తూనే ఉంటుండగా, ఈ మధ్య ఆ వార్తలు మరీ ఎక్కువయ్యాయి.

హీరోయిన్ త్రిష కృష్ణన్ కు ఉన్న క్రేజ్ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. దాదాపు 20 ఏళ్లుగా సినీ ఇండస్ట్రీలో ఉన్న త్రిష ఇప్పటికీ యంగ్ హీరోయిన్లతో సమానంగా పోటీ పడి, విభిన్న పాత్రలతో ఆడియన్స్ ను అలరిస్తూ వస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఇప్పటికీ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్న త్రిష నాలుగు పదుల వయసు దాటినా ఇంకా పెళ్లి చేసుకోలేదు. త్రిష పెళ్లిపై కొన్నాళ్లుగా రూమర్లు త్రిష ఇప్పటికీ పెళ్లి చేసుకోకపోవడంతో ఎప్పటికప్పుడు ఆమె పెళ్లి గురించి సోషల్ మీడియాలో వార్తలొస్తూనే ఉంటుండగా, ఈ మధ్య ఆ వార్తలు మరీ ఎక్కువయ్యాయి. త్రిష ఓ స్టార్ హీరోతో ప్రేమలో ఉందని, త్వరలోనే అతన్ని పెళ్లి చేసుకోబోతుందని అంతేకాకుండా త్రిష రాజకీయాల్లోకి కూడా వస్తుందని వార్తలొస్తున్న నేపథ్యంలో ఈ వార్తలపై త్రిష రియాక్ట్ అయ్యారు. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! ఇలాంటివి చూస్తుంటే అసహ్యంగా ఉంది తన పెళ్లి, రాజకీయ అరంగేట్రం గురించి వస్తున్న వార్తల్లో ఏ మాత్రం నిజం లేదని త్రిష క్లారిటీ ఇచ్చారు. ఫ్రెండ్స్ తో దిగిన ఫోటోలను వేరేలా భావించి, దానికి అవాస్తవ కథనాలను జోడించి ప్రచారం చేస్తున్నారని, నేను ఎవరితో ఫోటో దిగితే వారితో పెళ్లి జరిగినట్టేనా? ఇంకా ఎంతమందితో నా పెళ్లి చేస్తారంటూ అం గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? పెళ్లి వార్తలపై స్వయంగా త్రిష క్లారిటీ ఇవ్వడంతో ఇప్పటికైనా ఈ రూమర్లు ఆగుతాయేమో చూడాలి. ఇక అమ్మడి కెరీర్ విషయానికొస్తే త్రిష చాలా కాలం తర్వాత తెలుగు సినిమాలోకి రీఎంట్రీ ఇస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న విశ్వంభర మూవీలో త్రిష హీరోయిన్ గా నటిస్తున్నారు. సుమారు రూ.150 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సోషియో ఫాంటసీ మూవీ వచ్చే ఏడాది సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

RX 100’, ‘మహాసముద్రం’ లాంటి ఇంటెన్స్, రా సినిమాలు తీయడంలో దర్శకుడు అజయ్ భూపతిది ప్రత్యేక శైలి.

100’, ‘మహాసముద్రం’ లాంటి ఇంటెన్స్, రా సినిమాలు తీయడంలో దర్శకుడు అజయ్ భూపతిది ప్రత్యేక శైలి. ఆయన ఇప్పుడు తన నాలుగో సినిమా 4 కోసం ప్లాన్ సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్ట్ కొద్ది వారాల క్రితమే ప్రకటించినా, అసలు సస్పెన్స్ మాత్రం హీరో, హీరోయిన్ల గురించే నడిచింది. ఇప్పుడు ఆ సస్పెన్స్‌కు తెరదించుతూ, టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న ఇద్దరు క్రేజీ స్టార్ కిడ్స్‌ను మేకర్స్ అధికారికంగా పరిచయం చేశారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా నేషనల్ సెన్సేషన్ రషా థడానీని స్వాగతిస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈమె 90ల నాటి స్టార్ హీరోయిన్ రవీనా టాండన్, ప్రముఖ నార్త్ ఇండియన్ డిస్ట్రిబ్యూటర్ అనిల్ థడానీల కుమార్తె. ఇప్పటికే ‘ఆజాద్’ అనే హిందీ చిత్రంతో ఎంట్రీ ఇచ్చిన రషా, ఉయ్ అమ్మా పాటతో సోషల్ మీడియాను షేక్ చేసింది. విడుదల చేసిన పోస్టర్‌లో రషా ఒక బైక్‌పై చాలా స్టైలిష్, రగ్డ్ లుక్‌లో కనిపించడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! ఇక ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచయం అవుతున్న హీరోది కూడా ఇండస్ట్రీలో చాలా పెద్ద బ్యాక్‌గ్రౌండ్. సూపర్ స్టార్ కృష్ణ గారి మనవడు, దివంగత రమేష్ బాబు గారి కుమారుడు అయిన జయ కృష్ణ ఘట్టమనేని ఈ సినిమాతో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. ఇలా ఘట్టమనేని మూడో తరం వారసుడు, రవీనా టాండన్ కూతురు కలిసి నటిస్తుండటం ఈ ప్రాజెక్ట్‌కు అతిపెద్ద హైలైట్‌గా నిలిచింది. దర్శకుడు అజయ్ భూపతి ఈ చిత్రాన్ని తన మార్క్ స్టైల్‌లో ప్లాన్ చేశారు. ఇది ఒక ఇంటెన్స్ లవ్ స్టోరి అని కొండల నడుమ చాలా సహజంగా సాగుతుందని చిత్ర బృందం తెలిపింది. ముఖ్యంగా, తన సినిమాల్లో హీరోయిన్ పాత్రలను చాలా బలంగా రాసుకునే అజయ్ భూపతి, ఈ సినిమాలో కూడా రషా థడానీ కోసం ఒక పవర్‌ఫుల్, ఇంటెన్స్ రోల్‌ను సిద్ధం చేశారని సమాచారం. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? ఈ భారీ డెబ్యూ ప్రాజెక్ట్‌కు టాలీవుడ్‌లోని ఇద్దరు దిగ్గజ నిర్మాతల అండ దొరికింది. లెజెండరీ ప్రొడ్యూసర్ సి. అశ్విని దత్ (వైజయంతీ మూవీస్) ఈ చిత్రాన్ని సమర్పిస్తుండగా, ‘చందమామ కథలు’ బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. ఈ కాంబినేషన్ చూస్తుంటే, ఇది డెబ్యూ సినిమా అయినా నిర్మాణ విలువలు ఏమాత్రం తగ్గకుండా భారీగా ఉండనున్నాయి. ఈ కొత్తతరం ప్రేమకథ రెగ్యులర్ షూటింగ్ ఈ నెలలోనే ప్రారంభం కానుంది. సినిమా అసలు టైటిల్‌ను, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. ఇక స్టార్ కిడ్స్, స్టార్ డైరెక్టర్, స్టార్ ప్రొడ్యూసర్స్ కలయికలో వస్తున్న ఈ సినిమా రాబోయే అప్డేట్స్ తో ఎలాంటి హైప్ ని క్రియేట్ చేస్తుందో చూడాలి.

# నాగార్జున ఫ్యామిలీ మెంబెర్ డిజిటల్ అరెస్ట్.. కింగ్ షాకింగ్ కామెంట్స్!




పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. నేపథ్యంలో సినీపెద్దలు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్టార్ నటుడు, నిర్మాత అక్కినేని నాగార్జున మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అవును... పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ నిర్వాహకుడి వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ వెబ్ సైట్ వెనకున్న మాస్టర్ మైండ్ ఇమ్మడి రవి వద్ద ఉన్న హార్డ్ డిస్క్ లో సుమారు 21 వేల సినిమాలు ఉన్నాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించడం షాకింగ్ గా మారింది. అనంతరం అక్కినేని నాగార్జున మీడియాతో మాట్లాడారు. ప్రభాస్ కొత్త లుక్స్.. దేనికోసం? ఈ సందర్భంగా... ఐబొమ్మతో సినిమా పైరసీ అనేది కేవలం రూ.20 కోట్ల కోసం చేసిన పని కాదని.. దీని వెనుక అంతర్జాతీయ రాకెట్, అంతర్జాతీయ మోసం ఉందని తెలిపారు. అతని వద్ద 50 లక్షల మంది సబ్ స్క్రైబర్స్ ఉన్నారని సీపీ సజ్జనార్ తెలిపారని.. అంటే వారందరి పర్సనల్ డేటా పూర్తిగా వాళ్ల వద్ద ఉన్నట్లేనని అన్నారు. ఈ నేపథ్యంలో తన కుటుంబంలో జరిగిన షాకింగ్ విషయాన్ని పంచుకున్నారు. ఇందులో భాగంగా... సుమారు ఆరేడు నెలల క్రితం తన కుటుంబ సభ్యుల్లో ఒకరిని ఆల్ మోస్ట్ రెండు రోజులు డిజిటల్ అరెస్ట్ చేశారని నాగార్జున తెలిపారు. దీని వెనుకున్న వ్యవస్థ పక్కాగా పని చేస్తుందని.. ఇందులో తొలుత ట్రాప్ చేస్తారని, బలహీనతలు తెలుసుకుంటారని.. ఈ క్రమంలో క్రెడిట్ కార్డ్ వివరాలతో పాటు అన్ని వివరాలు సంపాదిస్తారని అన్నారు. పైరసీ లో సినిమాలు చూపించడం అనేది బిగ్ ట్రాప్ అని తెలిపారు. హనీ రోజ్ ‘రాహేలు’ ట్రైలర్.. చీకట్లో ఎరుపెక్కిన కళ్ళు వెతకాలి..! తన ఇంట్లో ఫ్యామిలీ మెంబర్ కీ ఈ సమస్య ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించినట్లు నాగార్జున తెలిపారు. దీంతో పోలీసులు లైన్ లోకి రాగానే.. డిజిటల్ అరెస్ట్ కు ప్రయత్నించినవాళ్లు వెంటనే మాయమైపోయారని అన్నారు. అయితే, తర్వాత వాళ్లను ట్రేస్ చేయడం కుదరలేదని.. వాళ్లు అంత పగడ్బందీగా ఉన్నారని నాగ్ వివరించారు. పైరసీ సినిమా వెబ్ సైట్ నిర్వాహకులు.. జనాలకు ఏదో ఉచితంగా సినిమాలు చూపించాలని కాదని, దీని వెనుక బిగ్ ప్లాన్ ఉంటుందని, ఇందులో భాగంగా వేల కోట్ల రూపాయలు సంపాదన లక్ష్యం ఉంటుందని, ఇమ్మడి రవి వద్ద దొరికిన రూ.3 కోట్లు వాళ్ల సంపాదనలో ‘చిల్లర’ అని నాగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఆంధ్ర కింగ్ తాలూకా.. రామ్ కాన్ఫిడెన్స్ ఏ లెవెల్లో ఉందంటే..



‘ఇస్మార్ట్ శంకర్’ తర్వాత రామ్ పోతినేని నుంచి వస్తున్న ప్రతీ సినిమాపై అంచనాలు భారీగానే పెరుగుతున్నాయి. ఎందుకంటే అతను ప్రతీ సినిమాతో కొత్త తరహా ఎంటర్టైన్మెంట్ ప్లాన్ చేస్తున్నాడు. అందుకే ఈసారి ఆంధ్రా కింగ్ తాలుకా సినిమాపై కూడా పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అవుతున్నాయి. బడా హిట్స్ అందించిన మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో సినిమా కావడంతో, ‘ఆంధ్ర కింగ్ తాలూకా’పై ట్రేడ్ వర్గాల్లో సైతం గట్టి బజ్ నడుస్తోంది. ఇది రొటీన్ మసాలా సినిమా కాదు, “బయోపిక్ ఆఫ్ ఎ ఫ్యాన్” (ఒక అభిమాని బయోపిక్) అనే కొత్త కాన్సెప్ట్‌తో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమా ఔట్‌పుట్‌పై హీరో రామ్, నిర్మాతలు ఎంత నమ్మకంతో ఉన్నారంటే, ముందుగా ప్రకటించిన నవంబర్ 28కి బదులుగా, ఒక రోజు ముందే.. అంటే నవంబర్ 27నే సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే రామ్ ఫైనల్ కాపీ చూసుకున్నాడట. ఎక్కడ బోర్ కొట్టకుండా పర్ఫెక్ట్ టైమింగ్ లో సినిమా కొనసాగుతుందట. ఇక ఈసారి హిట్టు గ్యారెంటి అనే నమ్మకంతో రామ్ ఉన్నట్లు ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. కాన్ఫిడెంట్ వచ్చాకనే అనుకున్న డేట్ కంటే ముందుగానే సినిమాను రిలీజ్ చేయాలని డిసైడ్ అయ్యారట. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! ఈ నమ్మకానికి తగ్గట్టే, వివేక్ మెర్విన్ అందించిన పాటలు కూడా ఇప్పటికే చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి. రామ్, మైత్రీ సంస్థల ఇంతటి నమ్మకానికి అసలు కారణం దర్శకుడు మహేష్ బాబు పి అని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. ఆయన రాసుకున్న ఈ అభిమాని బయోపిక్ కథ, భారతీయ సినిమాలో మునుపెన్నడూ చూడని విధంగా చాలా కొత్తగా ఉందట. దర్శకుడు మహేష్ బాబు ఈ యూనిక్ పాయింట్‌ను అద్భుతంగా డీల్ చేశారని, అందుకే రామ్ ఈ ప్రాజెక్ట్‌ను అంతగా నమ్మాడని తెలుస్తోంది. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? ఈ సినిమా కేవలం రామ్ ఇమేజ్‌పైనే కాకుండా, కథనంపై బలంగా ఆధారపడి ఉంటుందని సమాచారం. “ప్రేక్షకులు ఈ సినిమాలో తమను తాము చూసుకుంటారు” అని మైత్రీ మూవీ మేకర్స్ చెబుతుండటం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ వినూత్న కథకు కన్నడ స్టార్ ఉపేంద్ర లాంటి పవర్‌ఫుల్ యాక్టర్ కీలక పాత్రలో నటించడం సినిమా స్థాయిని మరో మెట్టు ఎక్కించింది. సాంకేతికంగా కూడా ఈ సినిమాకు టాప్ టీమ్ పనిచేసింది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ దీనికి ఎడిటర్‌గా పనిచేస్తుండగా, సిద్ధార్థ నూని సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఇప్పటికే పాటలతో హైప్ తెచ్చిన టీమ్, నవంబర్ 18న కర్నూలులో భారీ ఎత్తున పబ్లిక్ ఈవెంట్ నిర్వహించి ట్రైలర్‌ను లాంచ్ చేయడానికి సిద్ధమవుతోంది. ఏదేమైనా సరికొత్త కాన్సెప్ట్ లో నెవ్వర్ బిఫోర్ అనే కాంబినేషన్ లో వస్తున్న ఆంధ్రా కింగ్ తాలుకా మంచి హైప్ క్రియేట్ చేసుకుంటోంది. ఇక నవంబర్ 27న రాబోతున్న ఈ సినిమా, ప్రేక్షకులకు ఎలాంటి కొత్త అనుభూతిని ఇస్తుందో చూడాలి.



# వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా!

మాస్ ఇమేజ్ ఉన్న రవితేజ భర్తమహాశయులు లాంటి కాన్సెప్ట్ లో నటిస్తుండటంతో? కథలో రాజా పాత్ర ఎలా ఉంటుంది? అన్నది అందరిలోనూ ఓ సస్పెన్స్. ఈ కథను డీల్ చేస్తోన్న కిషోర్ తిరుమల సెన్సిబుల్ డైరెక్టర్. ఎలాంటి పాయింట్ అయినా సున్నితంగా అందంగా చెప్పడం అతడి ప్రత్యేకత. డిజాస్టర్ అనే సినిమా ఇంత వరకూ అతడి ఖాతాలో లేదు. భర్త మహాశయులు అనే టైటిల్ ని బట్టే ఇదో ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అని తెలుస్తోంది. కానీ అందులో కిషోర్ మార్క్ తప్పని సరి అనడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో ఈ సినిమా రవితేజ మాస్ యాంగిల్ కి కాస్త దూరం జరిగి పని చేస్తున్నాడా? అన్న సందేహం అందరిలో ఉంది. ప్రభాస్ కొత్త లుక్స్.. దేనికోసం? వరుస ఫ్లాప్ ల పరంపరలో భర్తమహాశయులు ఉపశమనం ఇస్తుందనే అంచనాలు ఉన్నాయి. రిలీజ్ కు ముందు దీన్ని ఓ పాజిటివ్ సైన్ గాచెప్పొచ్చు. ఇదే పరంపరలో మరో క్లాసిక్ డైరెక్టర్ రవితేజకు జత అయ్యాడు. అతడే శివ నిర్వాణ. ఇద్దరి కాంబినేషన్ లో ఓ క్రైమ్ థ్రిల్లర్ తెరకెక్కుతుందంటూ ప్రచారం మొదలైంది. క్రైమ్ థ్రిల్లర్ అంటే రవితేజకు కొత్తేం కాదు. ఇప్పటికే ఈ జానర్ లో చాలా సినిమాలు చేసాడు. కానీ శివ నిర్వాణకు మాత్రం కొత్త ప్రయత్నమనే చెప్పాలి. హనీ రోజ్ ‘రాహేలు’ ట్రైలర్.. చీకట్లో ఎరుపెక్కిన కళ్ళు వెతకాలి..! ఇంత వరకూ శివ కేవలం క్లాసిక్ లవ్ స్టోరీలు మాత్రమే డీల్ చేసాడు. తన ప్రేమ కథని తెలివిగా ఎమోషన్ తో ప్రేక్షకులకు కనెక్ట్ చేసాడు. ఖుషీ సహా అదే ప్యాట్రన్ లో సాగినా డివైడ్ టాక్ తో బయట పడింది. నానితో టక్ జగదీష్ అంటూ యక్షన్ డ్రామా ప్రయత్నించాడు కానీ ఫలించలేదు. ఈ జానర్ శికు పూర్తిగా కొత్త. మరి క్రైమ్ థ్రిల్లర్లలో ఆరితేరిన రవితేజను శివ ఎంత కొత్తగా చూపిస్తాడు? అన్నది ఇప్పుడు ఆసక్తికరం. క్రైమ్ థ్రిల్లర్ జానర్లు ఆడియన్స్ కొత్తేం కాదు. సస్పెన్స్ థ్రిల్లర్స్, ఇన్విస్టిగేషన్ థ్రిల్లర్ చిత్రాలకు ఈ మధ్య కాలంలో ట్రెండింగ్ సబ్జెక్ట్ లుగా మారాయి. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? వాస్తవ సంఘటనల స్ఫూర్తితో కథలు అల్లి ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లేతో ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేస్తున్నారు.క్రైమ్ జానర్లో ప్రేక్షకులకు వీలైనంత కొత్త అనుభూతిని పంచడం కోసం రైటర్స్ కం మేకర్స్ ఎంతో గ్రౌండ్ వర్క్ చేస్తున్నారు. మరి రవితేజ కోసం శివ రాసిన క్రైమ్ థ్రిల్లర్ ఎంత కొత్తగా ఉంటుంది? క్రైమ్ కథల్లో శివ ఎంత ఇన్నో వేటివ్ గా ఉన్నాడు? అన్నది చూడాలి. అలాగే క్రైమ్ థ్రిల్లర్ అంటే రవితేజ మార్క్ యాక్షన్ ఎలివేషన్ ఎలాగూ ఉంటుంది. కిషోర్ ఫ్లేవర్ నుంచి బయటకు రాగేనే రాజా వెంటనే మళ్లీ ఓల్డ్ గెటప్ లోకి ఎక్కిపోతాడు.



# సంచలన వెబ్ సిరీస్ లో తమన్నా-కాజల్!

**కానీ రిలీజ్ అయిన తర్వాత ఫలితం అన్నింటిని పటా పంచల్ చేసింది. తన కళా ఖండంతో ప్రేక్షకుల్ని ఓ సరికొత్త ప్రపంచంలో విహరించేలా చేసాడు సంజయ్.**

మనీషా కోయిరాలా, సోనాక్షి సిన్హా, అతిది రావు హైదరీ, రిచా చద్దా, షర్మిన్ సెగల్ ఇలా బాలీవుడ్ భామలందర్నీ ఒకే ఫ్రేమ్ లో హీరామండి: ది డైమండ్ బజార్ లో సంజయ్ లీలా భన్సాలీ ఎంత అందంగా..అద్భుతంగా ఆవిష్కరిం చాడో చెప్పాల్సిన పనిలేదు. తొలి భాగం సీజన్ లో ఒక్కో పాత్ర ఒక్కో ఆణిముత్యంలా హైలైట్ అయింది. అందాల తారలంతా ఆ కథలో మహారాణుల్లా అలరించారు. ఓ పాత కథని సంజయ్ చెప్పడంతో ఇప్పటి జనరేషన్ కి కనెక్ట్ అవుతుందా? లేదా? అని రిలీజ్ కు ముందు ఎన్నో సందేహాలు వ్యక్తమయ్యాయి. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! సీక్వెల్ సన్నాహాల్లో సంజయ్ లీలా భన్సాలీ: కానీ రిలీజ్ అయిన తర్వాత ఫలితం అన్నింటిని పటా పంచల్ చేసింది. తన కళా ఖండంతో ప్రేక్షకుల్ని ఓ సరికొత్త ప్రపంచంలో విహరించేలా చేసాడు సంజయ్. తాజాగా ఇప్పుడీ సిరీస్ కు సీక్వెల్ కూడా ముస్తాబవుతుంది. మరికొన్ని రోజుల్లో సీక్వెల్ పట్టాలెక్కుతుందని రచయితల్లో ఒకరైన విభుపూరి తెలిపారు. ప్రస్తుతం సీక్వెల్ స్క్రిప్ట్ దశలో ఉంది. త్వరలోనే షూటింగ్ కి సంబంధించిన వివరాలు తెలియజేస్తాం అన్నారు. సీక్వెల్ లో యధావిధిగా పాత పాత్రలు కొనసాగుతాయి. అయితే వాటితో పాటు, మరికొన్ని కొత్త పాత్రలు యాడ్ కానున్నాయి. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? సౌత్ మార్కెట్ కోసమా? ఈ నేపథ్యంలో రెండు పాత్రలకు సౌత్ లో ఎంతో ఫేమస్ అయిన మిల్కీబ్యూటీ తమన్నా, చందమామ కాజల్ అగర్వాల్ ను కూడా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఆ రెండు పాత్రలు కూడా తొలి భాగం పాత్రలకు ధీటుగా మలుస్తారనే ప్రచారం జరుగుతోంది. ప్రత్యేకించి వీరిదర్నీ ఎంపిక చేసుకోవడానికి ఓ కారణం కూడా వినిపిస్తోంది. సౌత్ లో మరింతగా హీరామండి కనెక్ట్ అవ్వాలంటే కాజల్, తమన్నా లాంటి వారి సహకారం అవసరమని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మార్కెట్ పరంగా ఇద్దరు సీక్వెల్ కు ప్లస్ అవుతారు. రష్మిక ‘ది గర్ల్‌ఫ్రెండ్’ మేనియా.. పెరుగుతున్న వసూళ్లు! ఆ భామలకు తగ్గ నటీమణులే: ఇద్దర్నీ కూడా ఆ పాత్రలకు పర్ఫెక్ట్ ఛాయిస్ గానూ సంజయ్ భావిస్తున్నాడుట. ఇప్పటికే సౌత్ లో తమన్నా, కాజల్ అగర్వాల్ నటులుగా ఎగ్జిట్ అయ్యారు. అప్పుడప్పుడు అవకాశాలు వస్తే నటించడం తప్ప! మునుపటిలా ప్రయాణం చేయడం లేదు. ఇలాంటి తరుణంలో హీరామండి లాంటి సిరీస్ లో ఛాన్స్ అంటే గొప్ప అవకాశంగానే భావించొచ్చు. ఇలాంటి సిరీస్ లు వాళ్ల కెరీర్ కు ఎంతో దోహదం చేస్తాయి. హీరోయిన్లగా, ఐటం భామలగా కోలీవుడ్ సహా టాలీవుడ్ లోనూ సత్తా చాటారు. కాజల్ వయసు ఇప్పటికే 40 దాటగా, తమన్నా 35 క్రాస్ చేసింది. హీరామండి లో ఇప్పటికే భాగమైన వారి వయసు కూడా 35 నుంచి 40 ఏళ్లు పైబడిన వారే. వారందరికీ తమన్నా, కాజల్ సరితూగే నటులే.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.